

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్

https://www.sreechakranews.com

శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



సంపుటి 11 | సంచిక 262 | కర్నూలు | శుక్రవారం 06-11-2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

కూటమి నేతలకు తేల్చి చెప్పిన సీఎం చంద్రబాబు..!!



అమరావతి: నవంబర్ 5:(శ్రీచక్ర) కూటమి నేతలకు సీఎం చంద్రబాబు కీలక దిశా నిర్దేశం చేసారు. స్థానిక సంస్థల వేళ కూటమి నేత ల సమన్వయం.. క్షేత్ర స్థాయిలో పోలింగ్ గురించి కీలక సూచనలు అందించారు. మున్సివల్ ఎన్నికల్లో సమన్వయంతో ఫలితాలు సాధించామని.. అన్ని ఎన్నికల్లో ఇదే విధంగా మూడు పార్టీల నేతలు కలిసి కట్టుగా పని చేయాలని సూచించారు. ప్రస్తుతం జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతుండటంతో... క్షేత్ర స్థాయిలో వ్యవహరించాల్సిన తీరు పైన చంద్రబాబు కూటమి నేతలకు మార్గ నిర్దేశం చేస్తూ.. కీలక వ్యాఖ్యలు చేసారు.ఏపీలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ ఎన్నికల వ్యూహాల పైన కూటమి నేతలకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేసారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పోలింగ్ శాతం ఎంత మాత్రం తగ్గకూడదని కూటమి నేతలు, కేడర్‌కు చంద్రబాబు స్పష్టం చేశారు. ఎన్డీఏ ముఖ్య నేతలు, బూత్ స్థాయి కార్యకర్తలతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వృద్ధులు, దివ్యాంగులు తదితరులు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని వారికి దిశానిర్దేశం చేశారు. పరిషత్ ఎన్నికల్లో పోలింగ్ సజావుగా జరిగేలా సహకరించాలని కూటమి కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. పోలింగ్ స్వేచ్ఛాయుత వాతావరణంలో జరగాలని ఆకాంక్షించారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియను అడ్డుకునేలా ఎవరైనా ప్రయత్నిస్తే వెంటే పోలీసుల దృష్టికి తీసుకెళ్లాలని వారికి సూచించారు.

కూటమి నేతలకు చంద్రబాబు సూచనలు:ప్రత్యర్థి పార్టీ ఏమైనా అక్రమాలకు పాల్పడితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఓ వేళ ఘర్షణలు చోటు చేసుకుంటే సంయమనం పాటించాలని కూటమి కార్యకర్తలకు సీఎం చంద్రబాబు సూచించారు. కాగా.. మొత్తం 582 జడ్పీటీసీ స్థానాలకు 2,169 మంది, 7,767 ఎంపీటీసీ స్థానాలకు 18,843 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 31,460 పోలింగ్ కేంద్రాల్లో 2.61 కోట్లమంది ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. చంద్రగిరి, రైల్వే కోడూరు ప్రాంతాల్లో కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఘర్షణలు చోటు చేసుకున్నాయి. పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేసారు. మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్ శాతం తక్కువగా ఉండటంతో.. ఈ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరిగే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఏపీ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు.. మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ శాతం ఎంతంటే?



అమరావతి: నవంబర్ 5:(శ్రీచక్ర) ఆంధ్రప్ర దేశ్ వ్యాప్తంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. అక్కడక్కడ చిన్న చిన్న ఉద్రిక్తతలు మినహా.. అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ పోలింగ్ ప్రశాంతంగా నడుస్తోంది. ఓటర్లు భారీ ఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. మధ్యాహ్నం 1 గంట వరకు ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ శాతం వివరాలు ఇలా ఉన్నాయి.క్రమ సంఖ్య జిల్లా పోలింగ్ శాతం


1శ్రీకాకుళం 28.40%
2పార్వతీపురం మన్యం 28.76%
3విజయనగరం 31.23%
4విశాఖపట్నం 35.11%
5అనకాపల్లి 31.37%
6అల్లూరి సీతారామ రాజు29.49%
7 పోలవరం30.74%
8 కాకినాడ 28.92%
9కోనసీమ 27.60%
10తూర్పుగోదావరి 30.18%
11పశ్చిమగోదావరి 30.86%
12 ఏలూరు 26.36%
13కృష్ణా 34.85%
14ఎన్టీఆర్ 33.32%
15గుంటూరు 33.78%
16పల్నాడు 32.58%
17బాపట్ల 23.89%
18ప్రకాశం 30.39%
19మార్కాపురం32.01%
20ఎస్పీఎస్ఆర్ నెల్లూరు 29.61%
21తిరుపతి31.50%
22చిత్తూరు34.26%
23అన్నమయ్య34.20%
24 వైఎస్ఆర్ కడప36.35%
25అనంతపురం33.98%
26శ్రీ సత్యసాయి33.63%
28నంద్యాల33.42%

మధ్యాహ్నం 1 గంట వరకు రాష్ట్రవ్యాప్తంగా నమోదైన సగటు పోలింగ్ శాతం – 30.50%

అత్యధిక పోలింగ్: వైఎస్ఆర్ కడప ? 36.35%

రెండో స్థానం: విశాఖపట్నం ? 35.11%అత్యల్ప పోలింగ్: బాపట్ల ? 23.89%

ఎస్ఎస్ఆర్‌కు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల



ఢిల్లీనవంబర్ 5:(శ్రీచక్ర) : నాలుగు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటరు జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ (రాజువఇతిజీశ్రీ రాబీఎఎజీతీఎ ఖీవలతిబతినీని – రాఖీ)కు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. 2027 జనవరి 1ని అర్హత తేదీగా నిర్ణయించింది. ఈసీఐ ఆదేశాల మేరకు అరుణాచల్ ప్రదేశ్, చండీగఢ్, దాద్రా నగర్ హవేలీ అండ్ డామన్ అండ్ డయ్యూ, మిజోరం, ఒడిశా, సిక్కింలో అధికారులు ఎస్ఎస్ఆర్ నిర్వహించనున్నారు.

2026 నవంబర్ 20లోగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణను పూర్తి చేయాలని ఈసీఐ ఆదేశించింది. 2026 నవంబర్ 30న ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిపింది. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 30 వరకు ఓటరు జాబితాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లను స్వీకరించనున్నట్లు వెల్లడించింది. 2027 జనవరి 16లోగా అభ్యంతరాలు, క్లెయిమ్‌ల పరిష్కార ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు పేర్కొంది. 2027 జనవరి 21న తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు తెలిపింది.

కొత్త ఓటర్లకు అవకాశం..మరోవైపు, కొత్త ఓటర్ల నమోదుకు కూడా అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించింది. 2027 జనవరి 1 నాటికి 18 ఏళ్లు పూర్తయ్యే యువత ఓటరుగా నమోదు చేసుకోవచ్చని ఈసీఐ తెలిపింది. 2027 ఏప్రిల్ 1, జులై 1, అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు పూర్తయ్యే యువత కూడా ముందస్తుగా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. ఓటరు జాబితాలో పేరు చేర్చేందుకు ఫారం-6, విదేశాల్లో నివసించే భారతీయ ఓటర్లు ఫారం-6ం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఓటరు జాబితాలో పేర్ల తొలగింపునకు ఫారం-7, చిరునామా మార్పు, వివరాల సవరణ, ఇఖఎఅ మార్పు కోసం ఫారం-8ను వినియోగించాలని వెల్లడించింది.

అధికారులకు ఈసీఐ ముఖ్యమైన మార్గదర్శకాలు

ఆధార్ నంబర్ ఇవ్వడం ఐచ్ఛికం. ఆధార్ ఇవ్వలేదనే కారణంతో ఓటరు నమోదు దరఖాస్తును తిరస్కరించకూడదు. ఇవ్వటికే ఉన్న పేర్లను తొలగించకూడదు.

ఒకే ఇంట్లో నివసించే కుటుంబ సభ్యులందరి పేర్లు సాధ్యమైనంత వరకు ఒకే పోలింగ్ కేంద్రం, ఒకే విభాగంలో ఉండేలా చూడాలి.

ఒక పోలింగ్ కేంద్రంలో సాధారణంగా 1,200 మందికి మించి ఓటర్లు ఉండకూడదు.ఓటరు జాబితాలోని డూప్లికేట్ పేర్లు, మరణించినవారు, శాశ్వతంగా వలస వెళ్లినవారి వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలి.

ఏపీ సీఎంఆర్ఎఫ్‌కు విట్ యూనివర్సిటీ రూ.కోటి విరాళం..



అమరావతి, నవంబర్ 5:(శ్రీచక్ర) ఆర్నబ్, మురసు తుఫాన్‌ల బాధితుల సహాయ, పునరావాస కార్యక్రమాల కోసం విట్ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ జి. విశ్వనాథన్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధికి కోటి రూపాయలు విరాళంగా అందించారు. అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి రూ.కోటి డీడీని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ విశ్వనాథన్.. ప్రకృతి విపత్తుల సమయంలో రాష్ట్ర ప్రజలకు అండగా నిలవడం తమ నైతిక బాధ్యత అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలు, విపత్తు సహాయం, సమాజ అభివృద్ధి కోసం విట్ సంస్థ నిరంతరం కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో విట్ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్లు డాక్టర్ శంకర్ విశ్వనాథన్, డాక్టర్ శేఖర్ విశ్వనాథన్, విట్-ఏపీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి పాల్గొన్నారు.

గ్రూప్-1 మూల్యాంకన అక్రమాలపై ఈడీ ఉక్కుపాదం!

రూ.కోట్ల ఆర్థిక లావాదేవీలపై లోతైన దర్యాప్తు.. ప్రైవేట్ సంస్థల కార్యాలయాల్లో సోదాలు

(శ్రీచక్ర న్యూస్ ప్రత్యేక కథనం)

ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్-1 ఉద్యోగ నియామకాల మూల్యాంకన వివాదం మరోసారి రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణలపై ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ జరిపింది. తాజాగా ఈ వ్యవహారంలో మనీలాండరింగ్ కోణం వెలుగులోకి రావడంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)రంగంలోకిదిగింది. ఈడీ సోదాలతో గ్రూప్-1 మూల్యాంకన వ్యవహారం మరో కీలక మలుపు తిరిగింది. పరీక్షల నిర్వహణ, డిజిటల్ మూల్యాంకనం,మాన్యువల్‌మూల్యాంకనం,ప్రైవేట్ సంస్థలకు చెల్లించిననిధులు ,కాంట్రాక్టుల కేటాయింపుల వెనుక అసలు ఆర్థిక లావాదేవీలు ఏమిటన్న అంశాలపై దర్యాప్తు సంస్థ దృష్టి సారించింది. అయితే సోదాలు నిర్వహించడం మాత్రమేనేరంరుజువైనట్లుకాదనే విషయాన్ని గమనించాలి.ఏడు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలునవంబర్ 4వ తేదీ బుధవారం ఉదయం ఈడీ హైదరాబాద్ జోనల్ కార్యాలయానికి చెందిన అధికారులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మొత్తం ఏడు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిసరాల్లో ఆరు ప్రాంతాలు, గుంటూరు జిల్లాలో ఒక ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు.

ఈ సోదాల్లో ప్రధానంగా పరిశీలనకు వచ్చిన ప్రాంతాలు:రంగారెడ్డి జిల్లా ఖాసింబౌలిలో మాజీ ఐపీఎస్ అధికారి, మాజీ ఏపీపీఎస్సీ కార్యదర్శి పీఎస్ఆర్ ఆంజనేయులు నివాసం.బంజారాహిల్స్ పంచవటి కాలనీలో క్యామ్ సైన్ మీడియా కార్యాలయం.పంజాగుట్ట ఎర్రమంజిల్‌లో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి. మధుసూదనరావు నివాసం .సికింద్రాబాద్ డిఫెన్స్ కాలనీలో ట్రూగ్రేడర్ సర్వీసెస్‌కార్యాలయం.నేరేడ్‌మెట్‌లోఅక్కెల్లపెరిశ్రీనివాసరావుకు సంబంధించిన ప్రాంతం.అల్వాల్ వెంకటాపురంలో మహంకాళి రఘురామ్‌కు సంబంధించిన ప్రాంతం.గుంటూరు జిల్లా మంగళగిరి మండలం చినకాకాని సమీపంలోని హాయ్‌ల్యాండ్ రిసార్ట్.ఈ ప్రాంతాల్లో మూల్యాంకన కాంట్రా క్టులు, సంస్థల మధ్య ఆర్థిక లావాదేవీలు, నిధుల బదిలీలు, సంబంధిత వ్యక్తుల ఆస్తులు, ఇతర ఆర్థిక పత్రాలను ఈడీ పరిశీలించినట్లు వార్తా కథనాలు వెల్లడించాయి.

అసలు వివాదం ఎక్కడ మొదలైంది?:2018లో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 169 గ్రూప్-1 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. 2020 డిసెంబర్‌లో మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. అయితే ఈ పరీక్షల జవాబుపత్రాల మూల్యాంకనవిధానంపైతరువాతీప్రవివాదం తలెత్తింది. మొదట డిజిటల్ విధానంలో మూల్యాంకనం చేపట్టగా, దానిపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అనంతరం హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో సంప్రదాయ మాన్యువల్ మూల్యాంకన ప్రక్రియ చేపట్టాల్సి వచ్చింది. ఈ క్రమంలో జవాబు పత్రాల నిర్వహణ, ప్రైవేట్ సంస్థలకు అప్పగించిన బాధ్యతలు, మూల్యాంకన కేంద్రాల ఎంపిక, మార్కుల

భారీవర్షాలతో 3 జిల్లాలకు రెడ్ అలర్ట్

ఏలూరు, తూర్పుగోదావరిలో ఎన్నికల వాయిదా..!

ఏలూరు నవంబర్ 5:(శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ పై మురసు తుఫాన్ ప్రభావం ఇంకా తగ్గలేదు. తుఫాన్ బలహీనపడి అల్పపీడనం దశకు చేరుకున్నా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇంకా భారీ వర్షాలు కురుస్తున్నాయి. మరికొన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. దీంతో భారీ వర్షాలు కురుస్తున్న మూడు జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఇంకొన్ని జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ కూడా ప్రకటించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఏలూరు జిల్లాల్లోని నాలుగు మండలాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్ని వాయిదా వేశారు. తేల్చేసిన ఏపీ సర్కార్..! రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాలకు వాతావరణశాఖ భారీ వర్షాలతో రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఇవాళ ఈ మూడు జిల్లాల్లో అత్యంత భారీ వర్ష సూచన ఉందని హెచ్చరించింది. అలాగే అనకాపల్లి, కాకినాడ, కోనసీమ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆయా జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. అలాగే పశ్చిమగోదావరి జిల్లాకు సైతం వాతావరణశాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇక్కడ కూడా మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏలూరు జిల్లాలోని 4 మండలాల్లో ఇవాళ జరగాల్సిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్ని రేపటికి వాయిదా వేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. వేలేరుపాడు, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, పోలవరం మండలాల్లో ఎన్నికలు వాయిదా పడ్డాయి. కొయ్యలగూడెం మండలం అచ్చుతాపురంలోని 31,32 కేంద్రాల్లోనూ ఎన్నికలు వాయిదా వేశారు. అలాగే తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు వాయిదా వేశారు. తుపాను ప్రభావంతో వర్షాలు, కలెక్టర్ల నివేదికల ఆధారంగా ఎన్నికలు వాయిదా వేస్తున్నట్లు అధికారులు తెలిపారు.



సంపాదకీయం

ఐడీబీఐ వాటాలపై అనుమానాలు

బిజెపి ప్రభుత్వం మరో ప్రభుత్వ రంగ సంస్థను ప్రైవేటుకు అప్పగించేందుకు రంగం సిద్ధం చేసింది. 1964లో పారిశ్రామిక అభివృద్ధి రుణాల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పరచిన ప్రభుత్వ రంగ బ్యాంకు ఐడిబిఐ ని కెనడాకు చెందిన ఫెయిర్ ఫ్యాక్స్ హోల్డింగ్స్‌కి కేంద్రం అప్పగిస్తోంది. అక్టోబర్ 14న కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ దీనికి ఆమోద ముద్రవేసింది. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ఈ బ్యాంకుపై అధికారం చేతులు మారిపోతుంది. బ్యాంకుల విస్తరణ కారణంగా ఐడిబిఐ 2015లో పబ్లిక్ సెక్టర్ బ్యాంకుగా మారిపోయింది. ప్రస్తుతం అది మిగతా వాణిజ్య బ్యాంకుల మాదిరిగానే శాఖల ఏర్పాటుతోపాటు సేవలు అందిస్తోంది. దేశవ్యాప్తంగా ఉన్న 2100 శాఖలు ఉన్న ఈ బ్యాంకులో 20వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. 2015-16 లో ఈ బ్యాంకును మూల ధన కొరత, నిరర్థక ఆస్తుల పెరుగుదల లాంటి చిక్కులను ఎదుర్కొని రూ. 3వేల కోట్ల నష్టాలను మూట కట్టుకుంది. ఈ విపత్తు నుండి బ్యాంకును బయటపడేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసినీ వాడుకుంది. రూ. 22వేల కోట్లు వెచ్చించి ఎల్ఐసి ఈ బ్యాంకులో సుమారు సగం వాటాను సొంతం చేసుకుంది. అలా బలపడిన ఐడిబిఐ ఇప్పటికీ లాభాల బాటలోనే నడుస్తోంది. ఆనాటి వాటా అమ్మకంవల్ల ఈ బ్యాంకుపై హక్కులు 45.48% కేంద్ర ప్రభుత్వానికి, 49.24% ఎల్ఐసికి చెందుతాయి. ఇందులోంచి ఇప్పుడు కేంద్రం 30.48%, ఎల్ఐసి 30.24% వాటాను ఫెయిర్ ఫ్యాక్స్ హోల్డింగ్‌కి అమ్మేస్తున్నాయి. వాటి మొత్తం విలువ రూ. 53 వేల కోట్లు. జులైలో జరిగిన వేలం పాటలో ఆ ఒక్క సంస్థే పాల్గొనడంతో ఈ ఒప్పందం కుదిరింది. ఇందువల్ల రూ. 81 ఉన్న బ్యాంకు షేర్ విలువను రూ. 76కు తగ్గించవలసి వచ్చింది. ఎల్ఐసికి మిగలబోయే 19% వాటాను కూడా త్వరలోనే బహిరంగ మార్కెట్ ద్వారా అమ్మేసేందుకు ప్రభుత్వం పావులు కదుపుతోంది. ఐడిబిఐలో ఈ వాటాను కొనుగోలు చేసి బ్యాంకుపై పెత్తనం పొందుతున్న ఫెయిర్ ఫ్యాక్స్ హోల్డింగ్ సంస్థ యజమాని వివియన్ ప్రేమ్ వత్స. అతను ప్రవాస భారతీయుడు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, ఐఐటి మద్రాస్‌లో చదివాడు. కెనడా వెళ్లి ఒక దివాళా తీసిన బీమా కంపెనీని కొని ఫెయిర్ ఫ్యాక్స్ హోల్డింగ్‌గా పేరు మార్చి లాభాలు గడిస్తూ ప్రముఖ వ్యాపారవేత్తగా ఎదిగారు. తన వ్యాపార విస్తరణలో భాగంగా ఇప్పుడు ఐడిబిఐని కొనుగోలు చేస్తున్నారు. బలమైన పునాదులున్నప్పటికీ సంక్షోభంలో ఉన్న కంపెనీల్లో పెట్టుబడులు పెట్టడమే ప్రేమ్ వత్సా విజయానికి ప్రధాన సూత్రం. అలాంటి కంపెనీలను గుర్తించడంలో ఆయనకు అసాధారణమైన సామర్థ్యం ఉంది. అంతేకాదు, వాటిలో దీర్ఘకాలం పెట్టుబడులను కొనసాగించే సహనం కూడా ఉంది. కాలగమనాన్ని అంచనా వేయడంలోనూ వత్సా దిట్ట. సంక్షోభం రాబోతోందన్న సంకేతాలను ముందుగానే పసిగట్టగలరు. ఈ సామర్థ్యంతోనే 1987లో అంతర్జాతీయ స్టాక్ మార్కెట్ల పతనాన్ని, బ్లాక్ మండేగా ప్రసిద్ధి చెందిన పరిణామాన్ని, 1990లో జపాన్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలడాన్ని, 2008లో సబ్‌ప్రైమ్ సంక్షోభంగా పిలిచే అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభాన్ని ఆయన ముందుగానే గుర్తించారు. ఆ సమయంలో అమెరికా ఆర్థిక మందగమనాన్ని అవకాశంగా మలుచుకున్న ప్రేమ్ వత్సా, భవిష్యత్తులో మంచి పనితీరు కనబరిచే అవకాశమున్న కంపెనీల షేర్లను అతి తక్కువ ధరలకు కొనుగోలు చేశారు. అయితే, ఫెయిర్‌ఫాక్స్ కూడా ఎదురుదెబ్బలు చవిచూసింది. హార్వీ, ఇర్మా, మారియా తుపానులతో పాటు కాలిఫోర్నియాలో చెలరేగిన కార్చిచ్చుల వల్ల సంస్థకు గణనీయమైన నష్టాలు వచ్చాయి. కోవిడ్-19 మహమ్మారి కూడా సంస్థకు పెద్ద సవాలుగా మారింది. ఆ సమయంలో దాని బీమా వ్యాపారం భారీ నష్టాలను చవిచూసింది. అయితే, ప్రేమ్ వత్సా సామర్థ్యం ఫెయిర్‌ఫాక్స్‌ను మళ్లీ వుంజుకునేలా చేసింది. 2022 అక్టోబర్‌తో పోలిస్తే 2025లో ఫెయిర్‌ఫాక్స్ విలువ నాలుగు రెట్లు పెరిగింది. ఫెయిర్‌ఫాక్స్ వ్యాపార వ్యూహం విజయవంతమైంది. బీమా క్లెయిమ్‌లు చెల్లించాల్సిన సమయం రాకముందే భారీ మొత్తంలో ప్రీమియంలను వసూలు చేసి, బలమైన పునాదులున్నప్పటికీ తక్కువ ధరకు లభించే షేర్లలో పెట్టుబడులు పెట్టడం ద్వారా సంస్థ విజయాన్ని సాధించింది. వ్యాపార, పారిశ్రామిక రంగాలకు చేసిన అసాధారణ సేవలకు గుర్తింపుగా ప్రేమ్ వత్సాకు పద్మశ్రీ పురస్కారం లభించింది. ఇప్పటికే ఆయన 2016 లో రూ. 1180 కోట్లతో కేరళంలోని సిఎస్‌బి బ్యాంకులో 51% వాటా సొంతం చేసుకున్నారు. 2020 లో భారత కేంద్ర ప్రభుత్వం ఆయనను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించడం విశేషం. రిజర్వ్ బ్యాంక్ నిబంధనల ప్రకారం ఒక విదేశీయుడు దేశంలోని రెండు బ్యాంకులను హస్తగతం చేసుకోరాదు. ఈ లెక్కన ఫెయిర్ ఫ్యాక్స్ సంస్థ ఒక బ్యాంకు నుంచి వైదొలగాలి లేదా రెండు బ్యాంకులను కలిపేసి ఒక్క బ్యాంకుగా మార్చాలి. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకుల వాటాలను బహిరంగంగా అమ్మేస్తూ, వాటిలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని పెంచుతూ దేశ బ్యాంకింగ్ రంగాన్ని బలహీనపరుస్తోంది. బ్యాంకులను జాతీయం చేసిన లక్ష్యాలకు అవి దూరమవుతున్నాయి. ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ బ్యాంకు ఉద్యోగులు సమ్మెలు, ఆందోళనలు చేపట్టినా వాటి ప్రభావం ప్రభుత్వ చర్యలపై పెద్దగా ఉండడం లేదు. ఐడిబిఐని బాహాటంగా అమ్మేయడమే దీనికి తార్కాణం. దేశంలోని రెండు బ్యాంకులను ఒకే విదేశీ సంస్థ కొనుగోలు చేయడం వల్ల ఆ రెండు బ్యాంకుల ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. ఒక బ్యాంకులోంచి వాటా వెనక్కి తీసుకొనే బదులు రెండింటిని కలిపి వేయడానికే యాజమాన్యం మొగ్గు చూపుతుంది. ప్రైవేటు చేతుల్లోకి వెళ్లి తమ అస్తిత్వాన్ని కోల్పోవడానికి ఐడిబిఐ ఉద్యోగులు సిద్ధంగా లేరు. ఇప్పటికే ఫెయిర్ ఫాక్స్ సొంతమైన సిఎస్‌బి ప్రైవేటు బ్యాంకు, ఐడిబిఐ ప్రభుత్వ రంగ బ్యాంకు. ప్రభుత్వ రంగ సంస్థ ప్రైవేటు చేతుల్లోని వెళితే దాని ప్రభావం ఉద్యోగుల వని భారం, వేతనాలపై అధికంగా పడుతుంది.

గ్రూప్-1 మూల్యాంకన అక్రమాలపై ఈడీ ఉక్కుపాదం!

మెదటిపేజీ తరువాయి...

నమోదు విధానాలపై ప్రశ్నలు తలెత్తాయి.సిట్ దర్యాప్తులో డిజిటల్ మూల్యాంకన కాంట్రాక్టుకు సంబంధించిన రూ.1.38 కోట్ల చెల్లింపులు, క్యామ్‌సైన్ మీడియాకు మాన్యువల్ మూల్యాంకనానికి సంబంధించిన రూ.1.14 కోట్ల చెల్లింపులు పరిశీలనకు వచ్చాయి. ఈ రెండు సంస్థలకు పనులు అప్పగించిన విధానం, నిధుల వినియోగం, ఒప్పందాల చట్టబద్ధతపై దర్యాప్తు సాగింది.

హాయ్‌ల్యాండ్ రిసార్ట్‌లో 84 రోజుల వ్యవహారం: ఈ కేసులో అత్యంత కీలకమైన అంశం మంగళగిరి సమీపంలోని హాయ్‌ల్యాండ్ రిసార్ట్‌లో జరిగిన మూల్యాంకన ప్రక్రియ.సిట్‌నివేదిక ప్రకారం, 2021డిసెంబర్ నుంచి2022 ఫిబ్రవరివరకుసుమారు84 రోజుల పాటు గ్రూప్-1జవాబు పత్రాలు ప్రైవేట్ సంస్థ ఆధీనంలో ఉన్నట్లు గుర్తించారు.మూల్యాంకనానికి సంబంధించి అధికారికంగా ఎంపిక చేసిన సిబ్బందికి బదులుగా అర్హతలు లేని 66 మందిని డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా వినియోగించినట్లు సిట్‌ఆరోపించింది.వాస్తవంగా జవాబుపత్రాలనుపరిశీలించి మార్కులు కేటాయించకుండా, గతంలో నిర్ణయించిన మార్కులను ఓఎంఆర్ పత్రాల్లో నమోదు చేసినట్లు దర్యాప్తులో ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంలో ప్రభుత్వ నిధుల దుర్వినియోగం జరిగిందా? ప్రైవేట్‌సంస్థలకు చెల్లించిన మొత్తాలకు అనుగుణంగా పనులు జరిగాయా? జవాబు పత్రాల భద్రత, గోప్యత విషయంలో నిబంధనలు పాటించారా? అనే ప్రశ్నలు ఇప్పుడు ఈడీ విచారణలోప్రాధాన్యం సంతరించుకున్నాయి.

బార్‌కోడ్ అసమానతలు.. :సవరణలపై అనుమానాలుసిట్ దర్యాప్తులో పలు సాంకేతిక, విధానపరమైన లోపాలు వెలుగులోకి వచ్చినట్లు నివేదికలు పేర్కొన్నాయి. 287 బార్‌కోడ్ అసమానతలను గుర్తించినట్లు ఆగస్టులో వెలువడినసిట్ నివేదిక వివరించింది. హాయ్‌ల్యాండ్ మూల్యాంకనానికి సంబంధించిన స్లిప్పుల్లోసుమారు 24.26 శాతం సవరణ ద్రవం ఆనవాళ్లు ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నారు. ఎక్సెల్ షీట్లలోని మార్కులు, తుది డేటాబేస్‌లో నమోదైన మార్కుల మధ్య తేడాలు ఉన్నట్లు గుర్తించారు. డిజిటల్ మూల్యాంకన కాంట్రాక్టును టెండర్ లేకుండా రూ.1.38 కోట్లకు అప్పగించినట్లు సిట్ పేర్కొంది. మూల్యాంకన ప్రక్రియలో ఒకే జవాబు పత్రాలను మూడు దశల్లో పరిశీలించినట్లు వెల్లడించింది. 173 మంది సాక్షులను విచారించి, ఏడు కేంద్ర ఫోరెన్సిక్ ప్రయోగశాలల నివేదికలను పరిశీలించింది. ఈ అంశాలన్నీ మూల్యాంకన ప్రక్రియలో పారదర్శకత, నిబంధనల అమలుపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. కీలక మైన మరో అంశం.. ఎంపికైన అభ్యర్థులపై సిట్ ఏం చెప్పింది? ఈ కేసులో అత్యంత ముఖ్యమైన పరిణామం సెప్టెంబర్ 21న వెలువడినసిట్ తుది నివేదికకు సంబంధించిన వివరాలు.ఎంపికైన 165 మంది అభ్యర్థుల అసలు జవాబు పత్రాలను ఫోరెన్సిక్ పరీక్షలకు పంపగా,వాటిని మార్చినట్లు లేదా తారుమారు చేసినట్లు ఆధారాలు లభించలేదని సిట్ పేర్కొన్నట్లు న్యూఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం వెల్లడించింది.అదేవిధంగా 165 మంది ఎంపికైన అభ్యర్థుల్లో 76 మందికిసవరణల కారణంగా మార్కులు తగ్గగా, 66 మందికి మార్కులు పెరిగినట్లు నివేదికలో వివరించారు. అయితే ఎంపికైన అభ్యర్థులు ఉద్దేశపూర్వకంగా అక్రమాలకు పాల్పడ్డారని లేదా అక్రమ ప్రయోజనం పొందారని సిట్ నిర్ధారించలేదని స్పష్టం చేసింది.అంటేమూల్యాంకనప్రక్రియలోవిధానపరమైన ఉల్లంఘనలు ఉన్నాయన్నఅంశం ఒకటైతే,ఎంపికైనఅభ్యర్థులు అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణ మరోఅంశం.ఈరెండింటినీకలిపి చూడకూడదు. పోలీసు కేసు నుంచి ఈడీ దర్యాప్తు వరకు..ఈ వ్యవహారంపై విజయవాడలోని సూర్యారావుపేట పోలీస్ స్టేషన్‌లో 2025 ఏప్రిల్‌లో కేసు నమోదైంది. నమ్మకద్రోహం, మోసం, లెక్కల తారుమారు, నేరపూరిత కుట్ర వంటి అభియోగాలపై దర్యాప్తు ప్రారంభమైంది. ఈ కేసులో అప్పటి ఏపీపీఎస్సీ కార్యదర్శి పీఎస్ఆర్ ఆంజనేయులు, క్యామ్‌సైన్ మీడియా మేనేజింగ్ డైరెక్టర్ పి. మధుసూదనరావు అరెస్టయ్యారు. సిట్ దర్యాప్తు, పోలీసు కేసులో వెలుగులోకి వచ్చిన ఆర్థిక లావాదేవీల ఆధారంగా 2026 అక్టోబర్‌లో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ ఈసీఐఆర్ నమోదు చేసింది. తాజాగా నవంబర్ 4నఏడు ప్రాంతాల్లో సోదా లు నిర్వహించడం ఈ కేసు దర్యాప్తును మరో స్థాయికి తీసుకెళ్లింది.

ఈడీ విచారణలో ఇప్పుడు కీలకంగా మారనున్న ప్రశ్నలు: ఈడీ దర్యాప్తులో ప్రధానంగా పరిశీలించాల్సిన అంశాలు ఇవే.మూల్యాంకన కాంట్రాక్టులు అప్పగించిన విధానంలో ఆర్థిక అక్రమాలు జరిగాయా? ప్రభుత్వ నిధుల నుంచి విడుదలైన రూ.1.14కోట్లు, రూ.1.38 కోట్ల వినియోగం ఎలా జరిగింది? ప్రైవేట్ సంస్థలకు చెల్లించిన మొత్తాలు వాస్తవంగా చేసిన పనులకు అనుగుణంగానే ఉన్నాయా? మూల్యాంకన ప్రక్రియలో పాల్గొన్న వ్యక్తులకు ఏ విధంగా చెల్లింపులు జరిగాయి? ఈ వ్యవహారంలో వచ్చిన సొమ్మును ఇతర ఆస్తుల కొనుగోలు లేదా ఇతర లావాదేవీలకు మళ్లించారా? వ్యక్తులు, సంస్థల మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పత్రాలు ఏమి చెబుతున్నాయి?ఈప్రశ్నలకులభించే సమాధానాలు కేసు తదుపరి దిశను నిర్ణయించే అవకాశం ఉంది.

నిరుద్యోగుల ఆశలు..వ్యవస్థపైనమ్మకం నిలబడేనా?: గ్రూప్-1 వంటి ఉన్నతస్థాయి ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేలాది మంది అభ్యర్థులు సంవత్సరాల తరబడి కష్టపడతారు. కుటుంబాల ఆర్థిక పరిస్థితులను పక్కనపెట్టి, కోచింగ్‌లు తీసుకుంటూ, రేయింబవళ్లు చదువుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతారు. అలాంటి పరీక్షల్లో మూల్యాంకన విధానంపైనే అనుమానాలు వ్యక్తమైతే నిరుద్యోగ యువతలో ఆందోళన కలగడం సహజం. పరీక్షల నిర్వహణలో చిన్నపాటి నిర్లక్ష్యం జరిగినా దాని ప్రభావం అభ్యర్థుల భవిష్యత్తుపై పడుతుంది. అందువల్ల ఈ వ్యవహారంలో కేవలం వ్యక్తులపై చర్యలు తీసుకోవడమే కాకుండా, మూల్యాంకన విధానంలో ఎక్కడెక్కడ లోపాలు జరిగాయి? వాటికి బాధ్యులెవరు? భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి సంస్కరణలు తీసుకురావాలి? అన్న అంశాలపై ప్రభుత్వం, ఏపీపీఎస్సీ దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

ఈడీ సోదాలతో మరింత ఉత్కంఠ: గ్రూప్-1 మూల్యాంకన వివాదం పోలీసు దర్యాప్తు, సిట్ విచారణ, ఫోరెన్సిక్ పరీక్షలు, న్యాయస్థాన విచారణ దశలను దాటి ఇప్పుడు ఈడీ మనీలాండరింగ్ దర్యాప్తుకు చేరింది. ఏడుచోట్ల సోదాలు నిర్వహించడం ఈకేసులో కీలక పరిణామం.అయితే సోదాల్లో లభించిన పత్రాలు, ఆర్థిక లావా దేవీల పరిశీలన, సంబంధిత వ్యక్తుల వాంగ్మూలాలు, తదుపరి దర్యాప్తులో బయటపడే 169 ఉద్యోగాల భర్తీతో ప్రారంభమైన ఈ వ్యవహారం.. కోట్ల రూపాయల లావాదేవీలు, మూల్యాంకన విధానంలోని లోపాలు, నిరుద్యోగుల భవిష్యత్తు, ప్రభుత్వ నియామక వ్యవస్థ విశ్వసనీయత వరకు విస్తరించింది. ఈడీ దర్యాప్తులో వెలుగులోకి వచ్చే వాస్తవాలు ఏమిటన్నది ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి రేపుతోంది.

ఓటు హక్కును వినియోగించుకున్న శ్రీ మఠం పీఠాధిపతి

-స్వంత గ్రామాల్లో ఓటు హక్కును వినియోగించుకున్న ప్రజాప్రతినిధులు



మంత్రాలయం , ప్రతినిధి నవంబర్ 5 (శ్రీచక్ర): స్థానిక ఎంపీటీసీ , జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో మంత్రాలయం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని 50 వ పోలింగ్ కేంద్రంలో రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి , మాజీ టీటీడీ సభ్యులు సీతారామిరెడ్డి , కాచాపురం పోలింగ్ కేంద్రంలో , వైసీపీ మండలాధ్యక్షులు భీమారెడ్డి 52 బసాపురం గ్రామంలో ఉన్న పోలింగ్ కేంద్రంలో మండల వైసీపీ ఇన్చార్జ్ విశ్వనాథ్ రెడ్డి వగరూరు గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో



ఓటు హక్కును వినియోగించుకున్నారు. మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి ఆయన సతీమణి యశోదమ్మ , మంచాల సొసైటీ చైర్మన్ రామకృష్ణ రెడ్డి , మాజీ సర్పంచ్ రఘునాథరెడ్డి , టీడీపీ యువ నాయకులు రాకేష్ రెడ్డి మాధవరం గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించున్నారు. జనసేన పార్టీ ఇన్చార్జ్ లక్ష్మన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ప్రశాంతంగా ఎంపీటీసీ , జెడ్పీటీసీ ఎన్నికలు-మండలం మొత్తం 70.71శాతం పోలింగ్ నమోదు-మంత్రాలయం, కల్లుదేవకుంట గ్రామంలో స్వల్ప ఉద్రిక్తతలు



మంత్రాలయం ప్రతినిధి , నవంబర్ 5 (శ్రీచక్ర): మంత్రాలయంలో స్థానిక జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. మంత్రాలయం మండలంలో 49,134మంది ఓటర్లు ఉన్నారు. మంత్రాలయం మండల జడ్పిటిసి స్థానానికి ,15 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. 55 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అందులో 34, 737 ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 70.71 శాతం ఓట్లు పోలయ్యాయి. మంత్రాలయం మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో టిడిపి వైసిపి వర్గాల



మధ్య స్వల్ప ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. అలాగే మంత్రాలయం మండల కేంద్రంలో దొంగ ఓట్లు వేశారంటూ వైసీపీ నాయకులు పోలీసులతో వాగ్వివాదం చేశారు. మిగతా సుగురు, బూదురు, వగరూరు మాలపల్లి, మాధవరం, రచ్చుమరి, సుంకేశ్వరి గ్రామాలలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. ఏఎస్పి హుస్సేన్ పీరా, సిఐ గిరిబాబు, గుణశేఖర్ బాబు, మంత్రాలయం ఎస్సై మల్లికార్జున, మాధవరం ఎస్సై విజయ్ కుమార్, పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు.

పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత

మంత్రాలయం , నవంబర్ 5,(శ్రీచక్ర) : స్థానిక ఎంపీటీసీ ,జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. పోలింగ్ ముగిసే సమయంలో టీడీపీ నాయకులు దౌర్జన్యం గా పోలింగ్ కేంద్రాల్లోకి దూరి దొంగ ఓట్లు చేస్తున్నారని వైకాపా శ్రేణులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్న వైసీపీ నాయకులు పోలీసులు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద కు చేరిన వైఎస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డిని పోలీసులు అడ్డుకోవడం మరింత ఉద్రిక్తత నెలకొంది. పోలింగ్ కేంద్రం వద్ద టీడీపీ నాయకులు రామకృష్ణ రెడ్డి , రఘునాథరెడ్డి ఉండడంతో ఏఎస్పీ హుసేని పీరా , సిఐ గిరిబాబు గొడవ ను సద్దుమణిగిలే చేసి ఇరువురి వర్గీయులను అక్కడ నుంచి పంపించారు



చెంచులక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయానికి టీజీవీ గ్రూప్ తరపున రూ.10 లక్షల విరాళం

ఆలయ నిర్మాణం వెనుక నిర్వాహకుల భక్తి, సంకల్పం అభినందనీయం: మంత్రి టీజీ భరత్



కర్నూలు, నవంబర్ 5 (శ్రీచక్ర): భక్తి, దైవ సంకల్పంతో సొంత నిధులతో వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని అత్యంత వైభవంగా నిర్మించడం అభినందనీయమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలులోని శ్రీ చెంచులక్ష్మి వేంకటేశ్వరస్వామి దేవస్థానం ప్రతిష్ఠా మహోత్సవంలో మంత్రి టీజీ భరత్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన విశేష అభిషేకం, మూలమంత్ర హోమం, హారతి, తీర్థ పూజల్లో పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఆలయ నిర్మాణం వెనుక నిర్వాహకుల భక్తి, పట్టుదల, దృఢ సంకల్పం ఎంతో గొప్పవని కొనియాడారు. వారి సంకల్ప బలంతోనే ఇంత అద్భుతమైన ఆలయ నిర్మాణం సాకారమైందన్నారు. కర్నూలు నగరంలో ఇంతటి గొప్ప ఆలయం నిర్మాణం జరగడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీజీవీ గ్రూప్ తరపున ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల కోసం రూ.10 లక్షల విరాళాన్ని మంత్రి అందజేశారు. మంచి కార్యక్రమాలకు, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు టీజీవీ గ్రూప్ ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తుందని తెలిపారు. కర్నూలులో నిర్మితమైన ఈ ఆలయం నగర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని మంత్రి అన్నారు. భక్తులందరూ ఆలయాన్ని సందర్శించి శ్రీ చెంచులక్ష్మి సమేత వేంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులు పొందాలని టీజీ భరత్ ఆకాంక్షించారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్

ఎన్నికల వ్యయ నియంత్రణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై క్షేత్రస్థాయిలో పరిశీలన

పాణ్యం, గోస్పాడు, బండి ఆత్మకూరు మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ పి. శ్యామల

నంద్యాల, నవంబర్ 05 (శ్రీచక్ర): నంద్యాల జిల్లాలో నిర్వహిస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల వ్యయ పరిశీలకురాలు (ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్) పి. శ్యామల ఆయా మండలాల్లో పర్యటించి పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా పాణ్యం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంతో పాటు గోస్పాడు మండలంలోని రాయపాడు గ్రామం, బండి ఆత్మకూరు మండలంలోని పోలింగ్ కేంద్రాలను ఆమె గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు తీరు, ఎన్నికల వ్యయాలకు సంబంధించిన అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరిగేలా సంబంధిత అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆమె సూచించారు.



కర్నూలు, నంద్యాల జిల్లాల్లో సుస్థిర జీవనశైలి వారోత్సవాలు



సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలి ?

ప్రజలకు ఏపీపీసీబీ విజ్ఞప్తి

రైతు బజార్లు, ఆసుపత్రులు, కార్యాలయాల్లో

అవగాహన కార్యక్రమాలు

కర్నూలు, నవంబర్ 5 (శ్రీచక్ర): పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఒక్కసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా నివారించాలని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ) ప్రజలకు విజ్ఞప్తి చేసింది. బోర్డు ఆదేశాల మేరకు కర్నూలు ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో, జోనల్ కార్యాలయం, జోనల్ ప్రయోగశాల సిబ్బంది సహకారంతో కర్నూలు, నంద్యాల జిల్లాల్లో బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాల్లో భాగంగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా కర్నూలు నగరంలోని రైతు బజార్లలో ప్రజల భాగస్వామ్యంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, లయన్స్ క్లబ్ కర్నూలు మెల్విన్ జోన్స్, కళాజాతర బృందం సహకారంతో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీపీసీబీ కార్యనిర్వాహక ఇంజినీర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని వివరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు భూసారం, జలవనరులు, పర్యావరణ సమతుల్యతపై ప్రతికూల ప్రభావం చూపుతాయని తెలిపారు. ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా చెక్క స్పూన్లు, పర్యావరణహిత ప్లేట్లు, స్టీల్ డబ్బాలు, వస్త్ర సంచులు వంటి పునర్వినియోగ వస్తువులను ఉపయోగించాలని సూచించారు. ముఖ్యంగా మార్కెట్లకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా వస్త్ర సంచులను వెంట తీసుకెళ్లాలని కోరారు.కార్యక్రమంలో భాగంగా ప్రజలకు వస్త్ర సంచులను పంపిణీ చేసి, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. మేరీ లైఫ్ (లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్) ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా కర్నూలులోని మెడికవర్ ఆసుపత్రి, శ్రీ చక్ర ఆసుపత్రుల్లోనూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆసుపత్రుల సిబ్బందికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలు, పర్యావరణహిత ప్రత్యామ్నాయాల వినియోగంపై వివరించారు. వారికి వస్త్ర సంచులు పంపిణీ చేసి మేరీ లైఫ్ ప్రతిజ్ఞ చేయించారు. ఏపీపీసీబీ జోనల్ కార్యాలయ భవనంలోనూ అవగాహన కార్యక్రమం నిర్వహించి కార్యాలయ సిబ్బందికి వస్త్ర సంచులు పంపిణీ చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు.ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యత పెంపొందించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించడం, సుస్థిర జీవనశైలిని అలవర్చుకోవడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలని, వస్త్ర సంచులు, స్టీల్ పాత్రలు, ఇతర పర్యావరణహిత వస్తువులను వినియోగించాలని ఏపీపీసీబీ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు

ఎన్నికల ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా.ఏ.సిరి



కర్నూలు, నవంబర్ 5 (శ్రీచక్ర): ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.ఏ.సిరి వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించి సంబంధిత రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఎంపిటిసి, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్ / జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఓటింగ్ సరళిని, పోలింగ్ ప్రక్రియను వెబ్‌కాస్టింగ్ ద్వారా క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. పోలింగ్ కేంద్రాల వద్ద అధిక సంఖ్యలో ప్రజలు గుమిగూడకుండా తగిన చర్యలు తీసుకోవడంతో పాటు, ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా, పోలింగ్ కేంద్రాల వరిసరాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేస్తూ పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..ఖ

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



మంత్రాలయం , ప్రతినిధి నవంబర్ 5,(శ్రీచక్ర) : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం , మాధవరం గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఎంపిటిసి జడ్పీటీసీ ఎన్నికల ఓటింగ్ సరళిని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి సమస్యాత్మక గ్రామాల పై ప్రత్యేక నిఘా ఉంచినట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.జిల్లాలో జరిగిన ఎంపిటిసి జడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. అడిషనల్ ఎస్పీ హుసేన్ పీర, సిఐ గిరిబాబు, గుణశేఖర్ బాబు, ఎస్సై మల్లికార్జునతోపాటు ఇతర పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

జాలవాడిలో గొర్రెపిల్లలపై కుక్కలు దాడి, మృతి చెందిన 40 గొర్రె పిల్లలు, లబోదిబోమంటున్న బాధితులు,



పెద్దకడబూరు, నవంబర్, 5 (శ్రీ చక్ర) :–పెద్దకడుబూరు మండల పరిధిలోని జాలవాడి గ్రామంలో జరుగుతున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో ఓటు వేయడానికి వచ్చి పోయే లోపల గొర్రెల కాపరి యొక్క గొర్రె పిల్లలైనా 40 గొర్రె పిల్లలపై గుంపులు గుంపులుగా వచ్చిన కుక్కలు దాడి చేయడంతో 40 గొర్రె పిల్లలు ఒక్కసారిగా మృతి చెందాయని బాధితులు లబోదిబోమంటున్నారు. దాడి చేసిన గొర్రె పిల్లల్లో కమ్మ గిరి గోపాల్ కు చెందిన గొర్రె పిల్లలు 20, కురువ మల్లయ్య కు చెందిన పది గొర్రె పిల్లలు, కురువ ఓంకార్ కి చెందిన పది గొర్రె పిల్లలు పూర్తిగా కుక్కలు దాడి చేయడంతో 40 గొర్రె పిల్లలు అక్కడికక్కడే మృతి చెందాయని గొర్రెలు కాపరులైన కంబగిరి గోపాలు, కురువ మల్లయ్య, కురువ ఓంకారి మాకు 40 గొర్రెపిల్లలు కుక్కలు దాడిలో మృతి చెందడంతో మాకు పూర్తిగా రెండు లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితులైన కంబగిరి గోపాల్,కురువ మల్లయ్య, కురువ ఓంకారి లబోదిబోమంటున్నారు.

ప్రజా తీర్పును గౌరవించడం నేర్చుకోండి

వైఎస్సార్‌సీపీ నాయకులకు టీడీపీ కార్పొరేటర్ల హితవు

23వ వార్డులో టీడీపీ అభ్యర్థి 118 ఓట్ల మెజారిటీతో విజయం..

మంత్రి టీజీ భరత్‌పై ఆరోపణలు సరికాదు



కర్నూలు, నవంబర్ 5 (శ్రీచక్ర): ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల సమయంలో ప్రజలు ఇచ్చిన తీర్పును ప్రతి ఒక్కరూ గౌరవించాలని కర్నూలు నగరపాలక సంస్థకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు హితవు పలికారు. గురువారం రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీడీపీ కార్పొరేటర్లు ప్రవీణ్ కుమార్, సురేంద్ర, సుంకన్న, కృష్ణవేణి, లలిత, మాజీ కార్పొరేటర్ పామన్న తదితరులు మాట్లాడారు. ఈ నెల 1వ తేదీన జరిగిన కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల్లో 23వ వార్డు నుంచి టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆనంద్ 118 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారని తెలిపారు. అయితే ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక వైఎస్సార్‌సీపీ నాయకులు తమ అభ్యర్థే గెలిచారని, మంత్రి టీజీ భరత్ తన అధికారాన్ని ఉపయోగించి టీడీపీ అభ్యర్థినిగెలిపించారని ఆరోపణలు చేయడం సరికాదని ఖండించారు. నగరపాలక సంస్థ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు సైతం కొన్ని స్థానాల్లో ఓటమి పాలయ్యారని, అయినప్పటికీ ప్రజల తీర్పును గౌరవిస్తూ ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. కానీ వైఎస్సార్‌సీపీ నాయకులు మాత్రం 23వ వార్డు విషయంలో మంత్రి టీజీ భరత్‌పై అనవసర విమర్శలు చేయడం తగదన్నారు. మంత్రి టీజీ భరత్ తన అధికారాన్ని ఉపయోగించి అభ్యర్థులను గెలిపించుకోవాలనుకుంటే అన్ని స్థానాల్లోనూ కూటమి అభ్యర్థులే విజయం సాధించేవారని, వైఎస్సార్‌సీపీకి 11 స్థానాలు కూడా దక్కేవి కావని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో తమ పార్టీ గెలిస్తే ఒకలా, ఓడిపోతే మరోలా మాట్లాడటం వైఎస్సార్‌సీపీ నాయకులకు అలవాటుగా మారిందని విమర్శించారు. మంత్రి టీజీ భరత్ తమకు రాజకీయాల్లో మూడాతనంతో వ్యవహరించడం నేర్పించారని, ప్రత్యర్థులపై వ్యక్తిగతంగా, అనవసరంగా విమర్శలు చేయడం తమకు అలవాటు చేయలేదని పేర్కొన్నారు. తాము కూడా వైఎస్సార్‌సీపీ నాయకులపై ఎన్నో విమర్శలు చేయగలమని, అయితే ప్రజాస్వామ్య సంప్రదాయాలను గౌరవిస్తూ సంయమనం పాటిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా వైఎస్సార్‌సీపీ నాయకులు 23వ వార్డు విజయం విషయంలో మంత్రి టీజీ భరత్‌పై చేస్తున్న విమర్శలను వెనక్కి తీసుకోవాలని, కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని సూచించారు. ఇకపై మంత్రి టీజీ భరత్‌పై అనవసర విమర్శలు చేస్తే తగిన రీతిలో స్పందిస్తామని హెచ్చరించారు.

కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న షేక్ జలీల్ అహ్మద్..,



కోట, నవంబర్ 5(శ్రీ చక్ర):కోట మండలంలో గురువారం ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ టీడీపీ మైనారిటీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.షేక్ జలీల్ అహ్మద్ సోదరుడు షేక్ జమయిల్ సతీమణి షేక్ జబిన్ కోట బిట్?2 ఎంపీటీసీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు. ఈ నేపథ్యంలో గురువారం జరిగిన పోలింగ్‌లో షేక్ జలీల్ అహ్మద్ కుటుంబ సభ్యులతో కలిసి పోలింగ్ కేంద్రానికి చేరుకుని తమ ఓటు హక్కును.వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటును బాధ్యతగావినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

16 సెగ్మెంట్లలో ఉత్సాహంగా ప్రచారం నిర్వహించిన

జెడ్పీటీసీ అభ్యర్థి తిరుమూరు వజ్రమ్మ..,

సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి..,

ప్రచారంలో చురుగ్గా పాల్గొన్న అభ్యర్థి..,

ప్రచారానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపిన వజ్రమ్మ..,



కోట,నవంబర్ 5 (శ్రీ చక్ర):జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో టీడీపీ తరపున పోటీ చేసిన జెడ్పీటీసీ అభ్యర్థి తిరుమూరు వజ్రమ్మ మండలంలోని 16 సెగ్మెంట్ల పరిధిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి గ్రామం,ప్రతి ప్రాంతాన్ని సందర్శిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనకు మద్దతు తెలపాలని ఓటర్లను అభ్యర్థించారు. వయసుతో సంబంధం లేకుండా ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొంటూ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి ఓట్లు అభ్యర్థించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ పిలుపు మేరకు తిరుమూరు వజ్రమ్మ రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తల సహకారంతో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు.పార్టీ శ్రేణులతో కలిసి మండలంలోని అన్ని సెగ్మెంట్లలో పర్యటిస్తూ ఓటర్లను కలుసుకుని తనకు అవకాశం కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా తిరుమూరు వజ్రమ్మ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో తనకు సహకరించిన టీడీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులకు,తనను ఆదరించి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.మరోవైపు తిరుమూరు వజ్రమ్మకు మండలంలోని టీడీపీ నాయకులు,కార్యకర్తలు తమ మద్దతును ప్రకటిస్తూ ఆమె గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కు నమ్మినబంటు అయినా టిడిపి సీనియర్ యువ నాయకులు తిరుమూరు .మురళి సతీమణి జడ్పీటీసీ అభ్యర్థి తిరుమూరు వజ్రమ్మ కావడం విశేషం

తెలంగాణ ఆత్మగౌరవానికి అక్షర శిఖరం దాశరథినిజాం నిరంకుశత్వానిపై కలాన్ని ఆయుధంగా మలిచిన ప్రజాకవి దాశరథి కృష్ణమాచార్యులు



మార్కాపురం నవంబర్ 5(. శ్రీ చక్ర)మార్కాపురం.జిల్లా.త్రిపురాంతకంలో గురువారం దాశరథి కృష్ణమాచార్యులు 39వ వర్ధంతి సందర్భంగా దాశరథి చిత్ర పటానికి ప్రముఖ రచయిత, శ్రీశ్రీ కళావేదిక జాతీయ సహాయ కార్యదర్శి గొట్టిముక్కుల నాసరయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాసరయ్య మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి, తన కలంతో ప్రజల్లో చైతన్యాన్ని రగిలించిన విప్లవ కవి అని కొనియాడారు.నాతెలంగాణ కోటి రతనాల వీణ అనే అమర నినాదంతో తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటారని అన్నారు. కవిగా, రచయితగా , సినీ గేయ రచయితగా ఆయన అందించిన సాహితీ సేవలు అపారమని, అన్యాయంపై ప్రశ్నించే ఆయన అక్షరాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దాశరథి భౌతికంగా దూరమైనా, ఆయన సాహిత్యం ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతుందని గొట్టిముక్కుల నాసరయ్య తెలిపారు. ఎస్సి గృహ వసతి విద్యార్థులు పాల్గొన్నారు.

భీమునిచెరువు పోలింగ్ బూత్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం!

నారాయణవనం మండలంలో ఎన్నికల ఏర్పాట్లపై క్షేత్రస్థాయి పరిశీలన నారాయణ



వనం, నవంబర్, 5(శ్రీ చక్ర)తిరుపతి జిల్లా, సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం నారాయణవనం మండలం కసింమిట్ట ఎంపీటీసీ సెగ్మెంట్ పరిధిలోని భీమునిచెరువు పోలింగ్ బూత్‌ను సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ బూత్ వద్ద చేపట్టిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలను సమీక్షించారు.ఈ కార్యక్రమంలో సత్యవేడు తెలుగుదేశం పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి, స్థానిక మాజీ జడ్పీటీసీ సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ మాజీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

మార్కాపురం నవంబర్ 5.(శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా .తర్లుపాడు మండలంలోని కేతగుడిపి ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా తుమ్మలచెరువు గ్రామంలో జరుగుతున్న పోలింగ్‌ను జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత పరిశీలించారు. ఎన్నికల నిర్వహణ తీరును సమీక్షించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా,పారదర్శకంగా జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



పండుగ సాయన్న జాతర గోడ పత్రిక ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి...



మహబూబ్ నగర్ బ్యూరో(విజయ తెలంగాణ): నవంబర్ 5 :బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పక్షపాతి పండుగ సాయన్న జాతర మహోత్సవాల గోడ పత్రికను ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. పండుగ సాయన్న సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడు పండుగ సాయన్న అని, ఆయన చూపిన బాట నేటి తరానికి ఆదర్శనీయమని కొనియాడారు. అణగారిన వర్గాల సంక్షేమానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. డిసెంబర్ 10,2026 న మన్యంకొండలో నిర్వహించే పండుగ సాయన్న జాతరను ప్రజలందరూ ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వాహకులకు, సేవా సంస్థ ప్రతినిధులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోనగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైత్రి యాదయ్య, పాతూరి కుమార్ కార్పొరేటర్ ఎస్ శేఖర్, 'పండుగ సాయన్న' సామాజిక సేవా సంస్థ ప్రతినిధులు కృష్ణ , స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

మన్యంకొండలో పండుగ సాయన్న భారీ విగ్రహం...

భావితరాలకు పండుగ సాయన్న పోరాట చరిత్రను అందిస్తాం...

ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి...



మహబూబ్ నగర్ బ్యూరో(విజయ తెలంగాణ): నవంబర్ 5:పేద ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వీరుడు పండుగ సాయన్న పోరాట చరిత్రను భావితరాలకు సగర్వంగా అందిస్తామని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాబిన్ హుడ్ గా పేరుగాంచిన పండుగ సాయన్న ఆశయాలు, త్యాగాలను స్మరించుకునేలా పేదల తిరుపతి గా ప్రసిద్ధి చెందిన మన్యంకొండ దేవాలయ ప్రాంగణంలో పండుగ సాయన్న భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. విగ్రహ ఏర్పాటుకు సంబంధించి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మన్యంకొండలో అనువైన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పండుగ సాయన్న జీవితం, పేదల కోసం చేసిన పోరాటాలు నేటి యువతకు, భావితరాలకు గొప్ప స్ఫూర్తినిస్తాయన్నారు. ఆ మహనీయుని పోరాట పటిమను ప్రజల్లో సజీవంగా ఉంచడమే విగ్రహ ఏర్పాటు ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. స్థల పరిశీలన పూర్తయినందున, పరిపాలనాపరమైన పనులను వేగవంతం చేసి త్వరలోనే విగ్రహ ప్రతిష్ఠాపనకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. అనంతరం నిర్మాణంలో ఉన్న తెలంగాణ టూరిజం హోటల్ ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఓబ్లాయిపల్లి సర్పంచ్ కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైత్రి యాదయ్య, మల్లు అనిల్ రెడ్డి, ఖాజా, చంద్రమౌళి, తుప్పలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వి.మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు...

శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ మేయర్ ఎం.ఎస్. ఆర్..

.మహబూబ్ నగర్ బ్యూరో:(విజయ తెలంగాణ) నవంబర్ 5:మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన పెద్దలు ప్రముఖ న్యాయవాది, కళా పోషకుడు వి.మనోహర్ రెడ్డి 81వ జన్మదినాన్ని పురస్కరించుకుని మహబూబ్ నగర్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి ఆయన నివాసంలో శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూమహబూబ్ నగర్ ప్రాంత అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి, కళాకారుల ఆదుకోవడం లో మనోహర్ రెడ్డి చేసిన సేవలు ఎంతో అభినందనీయమన్నారు.ఎంతో కాలంగా ప్రజా జీవితంలో ఉంటూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారు. వదవులను ఆశించకుండా నిస్వార్థంగా సేవలందించారని అన్నారు. ఆయన సీనియారిటీ, మార్గదర్శకత్వం ఎంతోమంది యువ నాయకులకు ఆదర్శప్రాయం అని కొనియాడారు.మనోహర్ రెడ్డి ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని, భగవంతుడు ఆయనకు ఆయుషు, ఆరోగ్యం ప్రసాదించి మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవ చేసే భాగ్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు డిప్యూటీ మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ఆర్ రామకృష్ణ, డాక్టర్ శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

కాజులూరులో ప్రశాంతంగా ముగిసిన జెడ్పిటిసి,ఎంపిటిసి పోలింగ్ .66.98 శాతం పోలింగ్ నమోదు..కరుణించిన వరుణుడు ఉత్సాహంగా పాల్గొన్న ఓటర్.














కాజులూరు, నవంబర్,5(శ్రీ చక్ర) రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు జరిగిన పోలింగ్ బుధవారం ప్రశాంతంగా ముగిసింది.సాయంత్రం 5 గంటల వరకు అందిన అధికారిక గణాంకాల ప్రకారం 66.98 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం మండల పరిధిలో 57,వేల 81 మంది ఓటర్లకు గాను 38, వేల 237 మంది ఓటు హక్కు వినియోగించు కున్నారు.మండల పరిధిలో 66 పోలింగ్ కేంద్రాల్లో 57,81మంది ఓటర్లకు గాను 38 వేల 237 ఓట్లు పోలై 66.98 శాతం నమోదు కాగా ఉదయం 9 గంటలకు 9.8 శాతం నమోదు కాగా పురుషులు 3,వేల 601 మంది, మహిళలు 1,953 మంది తమ తమ ఓటు హక్కును వినియోగించు కోగా, ఉదయం 11 గంటలకు 26.95%శాత పోలింగ్ నమోదై పురుషులు 8,వేల 660 మంది, మహిళలు 6,721 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు అలాగే మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి 43.55% నమోదు కాగా పురుషులు 12,వేల 769మంది, మహిళలు 12,వేల 087 మంది తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే మధ్యాహ్నం మూడు గంటల సమయానికి 52.22 శాతం నమోదు కాగా 15వేల 28 మంది పురుషులు, 14,వేల 778 మంది స్త్రీలు తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సమయం ముగిసేసరికి 66.98% పోలింగ్ నమోదు కాగా మొత్తం 57,వేల 81 మంది ఓటర్లకు గాను 19,వేల 532 మంది పురుషులు, 18,705 మంది మహిళలు తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా మొత్తం మీద మహిళలు కంటే పురుషులు 827 మంది అత్యధికంగా తమ తమ ఓటు హక్కును ఆయా చోట్ల వినియోగించుకున్నారు.దీంతో మండల పరిధిలో బుధవారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచే ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అయితే తొలుత మందకొడిగా సాగిన పోలింగ్ 10 గంటల తర్వాత పుంజుకోవడంతో పోలింగ్ ముగిసేసరికి మొత్తం 66.98 శాతం నమోదు అయ్యింది.కరుణించిన వరుణుడు ఉత్సాహంగా పాల్గొన్న ఓటర్లు. గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు గురువారం జరిగే పోలింగ్ కు ఏవిధంగా జరుగుతాదో అన్న మీమాంసలో రాజకీయ పార్టీలు నేతలు, అధికారులు ఉండగా ఊహించని విధంగా గురువారం ఎన్నికలకు వరుణుడు కరుణించడంతో. మండలంలో ఓటర్లు తమ ఓటు హక్కును ఉత్సాహంగా వినియోగించుకున్నారు.గొల్లపాలెం ,కాజులూరులో ఓటు హక్కును వినియోగించుకున్న జడ్పిటిసి అభ్యర్థులు. కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో వైకాపా జడ్పిటిసి అభ్యర్థిని దాకారపు జయప్రద తన ఓటు హక్కును వినియోగించుకోగా, మండల కేంద్రమైన కాజులూరులో జనసేన పార్టీ తరపున పోటీ చేసిన జడ్పిటిసి అభ్యర్థిని కోటి శేషారత్నం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కాజులూరు మండలంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జేసీ అపూర్వ భరత్





కాజులూరు, నవంబర్ 5 (శ్రీచక్ర) స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా గురువారం జిల్లావ్యాప్తంగా కొనసాగుతున్న మండల పరిషత్, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల ఓటింగ్ ప్రక్రియను జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ పరిశీలనలో భాగంగా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ కాజులూరు మండలంలో పర్యటించారు. మండల పరిధిలోని మంజేరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో ఓటర్ల హాజరు శాతాన్ని, ఓటింగ్ సరళిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పోలింగ్ సిబ్బందితో మాట్లాడి పోలింగ్ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. క్యూలైన్ల నిర్వహణ, పోలింగ్ నమోదు, పోలింగ్ కేంద్రాల్లో వృద్ధులు, దివ్యాంగులకు కల్పించిన ప్రత్యేక సదుపాయాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని ప్రాథమిక వసతులను సిద్ధంగా ఉంచాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని, పోలింగ్ ముగిసే వరకు సిబ్బంది పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించి, ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని జేసీ స్పష్టం చేశారు. అలాగే మండల పరిషత్ కార్యాలయానికి చేరుకుని అక్కడ పోలింగ్ పరిస్థితులను రిటర్నింగ్ అధికారి ఎంపిడిఓ తాహసిల్దార్ లను అడిగి తెలుసుకున్నారు.ఈ పరిశీలనలో జేసీ వెంట ఎంపిడిఓ జె.రాంబాబు, రిటర్నింగ్ అధికారి ఆర్ విజయ్ రాజు, తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్,ఆయా మండలాల రెవెన్యూ, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ...

దర్యాప్తులో జాప్యం లేకుండా నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి...

మాదకద్రవ్యాల నియంత్రణ, మహిళలు చిన్నారుల భద్రత, సైబర్ నేరాల కట్టడిపై ప్రత్యేక దృష్టి సారించాలి...

-నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాలు...

మహబూబ్ నగర్ బ్యూరో:(విజయ తెలంగాణ): నవంబర్ 5: మహబూబ్నగర్జిల్లాలో నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం, నాణ్యమైన దర్యాప్తు, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి పోలీస్ అధికారి ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంతో పాటు నేరస్తులకు చట్ట ప్రకారం శిక్ష పడేలా పటిష్టమైన ఆధారాలతో కేసుల దర్యాప్తు పూర్తి చేయాలని సూచించారు.గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ డి.జానకి అధ్యక్షతన నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని నేరాల పరిస్థితి, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, పోలీస్ స్టేషన్ల పనితీరు, శాంతిభద్రతల పరిరక్షణ తదితర అంశాలను సమీక్షించి పోలీస్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ: ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్ కేసులను సమీక్షిస్తూ, వాటి పరిష్కారానికి నిర్దిష్ట కార్యాచరణ రూపొందించుకోవాలని ఎస్పీ సూచించారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, అవసరమైన సాక్ష్యాధారాలను పక్కాగా సేకరించాలని, నిర్దేశిత గడువులోగా దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు. కేసుల విచారణలో నిర్లక్ష్యం, జాప్యం సహించబోమని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత: మహిళలు, బాలికలు, చిన్నారులపై జరిగే నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. భరోసా కేంద్రం, షీ-టీమ్స్ ద్వారా బాధితులకు తక్షణ సహాయం అందించాలని, మహిళల భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మహిళలపై నేరాలు, పోక్సో, ఎస్సీ/ఎస్టీ కేసులు, మిస్సింగ్ కేసులు, రౌడీ షీట్లపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. జిల్లాలో గంజాయి తదితర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగాన్ని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఎస్పీ ఆదేశించారు. మాదకద్రవ్యాల సరఫరా, విక్రయాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారిని గుర్తించి సంబంధిత శాఖల సమన్వయంతో డీ-అడిక్షన్ కేంద్రాలకు పంపించి అవసరమైన చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. యువత, విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై నిరంతరం అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ప్రజలకు పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, పారదర్శకతతో విధులు నిర్వర్తించాలని, నేరాల నియంత్రణలో సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్, జడ్చర్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ కమలాకం భూత్పూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య, ఇన్స్పెక్టర్ రవి బాబు, ఐటీ సెల్ సబ్ ఇన్‌స్పెక్టర్లు రవి, ఇతర ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యసేవలో ఆటంకాలు లేకుండా సేవలు అందించాలి : డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్



తాండూర్ : జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్‌హెచ్ఎం ఎం వైద్య సిబ్బంది ధర్నాలో ఉన్నందున వైద్య సేవలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని మంచి ర్యాల జిల్లా డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్ (ఆదేశించారు. తాండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.జాతీయ టీకాల కార్యక్రమంలో భాగంగా అందుబాటులో ఉన్న ఆరోగ్య కార్యకర్తలు సిబ్బందితో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా వ్యాధిగ్రస్తులను గుర్తించడం, నమోదు చేయడం, నిశ్చయ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడం, వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్టులను అందజేయాలన్నారు.మాతా శిశు సంరక్షణ, గర్భవతుల నమోదు, ఆసుపత్రిలో ప్రసవాలు, అమ్మఒడి అంబులెన్స్ సర్వీస్ లను ఉపయోగించుకొనుట, కీటక జనిత వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా లాంటివి ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామపంచాయతీ సర్పంచులు, సిబ్బంది పరిశుభ్రతపై, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, వైద్యాధికారి డాక్టర్ ఝాన్సీ, సీహెచ్వో జయమేరీ, పర్యవేక్షకులు రమాదేవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బ్లింకిట్ అంబులెన్స్ సేవల్లో మార్పులు.. ఇకపై నాన్ ఎమర్జెన్సీ బుకింగ్‌కు రూ.2,500 ఛార్జీ

న్యూఢిల్లీ ,ఇన్ని రోజులూ పూర్తి ఉచితంగా అంబులెన్స్ సేవలందించిన బ్లింకిట్ సంస్థ తమ విధానాలను సవరించింది. ఇకపై ఆ సంస్థ ఎమర్జెన్సీ, నాన్- ఎమర్జెన్సీ కేటగిరీల్లో ఈ సేవలను అందించనుంది. ప్రాణాపాయ స్థితి (ఇఎవతీణవనిఇఎ అనీనిటతిబితినీని)లో ఉన్న పేషెంట్లకు ఎప్పటిలాగే ఫ్రీ అంబులెన్స్ సదుపాయం కల్పించనుంది. అయితే నాన్- ఎమర్జెన్సీ అవసరాల కోసం అంబులెన్స్ బుక్ చేస్తే మాత్రం రూ.2,500 ఛార్జీ కింద వసూలు చేయనుంది. ఈ విషయాన్ని బ్లింకిట్ మాతృ సంస్థ ఎటర్నల్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు దీపిందర్ గోయల్ ఈరోజు (గురువారం) ఎక్స్ వేదికగా వెల్లడించారు.రెండేళ్ల క్రితం 'పది నిమిషాల్లో అంబులెన్స్' కాన్సెప్ట్‌తో బింక్లిట్ ఈ రంగంలో ప్రవేశించింది. ఉచితంగా అందులోనూ అత్యంత వేగంగా అంబులెన్స్ సేవలు అందించింది. ఈ క్రమంలో కొందరు నాన్-ఎమర్జెన్సీ అవసరాల కోసం ఈ ఉచిత నదుపాయాన్ని వినియోగించుకుంటున్నారని ఆ సంస్థ గ్రహించింది. రెగ్యులర్ చెకప్స్ కోసం, ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ కావడం కోసం బ్లింకిట్ అంబులెన్స్ బుక్ చేస్తున్నారని గుర్తించింది. అందుకే నాన్- ఎమర్జెన్సీ బుకింగ్‌కు రూ.2,500 వసూలు చేయాలని నిర్ణయించింది. అయితే ఎమర్జెన్సీ కండిషన్‌లో మాత్రం అంబులెన్స్ సేవలు పూర్తి ఉచితంగానే ఉంటాయని దీపిందర్ గోయల్ తెలిపారు.



మురసు తుపాను ఎఫెక్ట్..

వాయిదా పడ్డ కేఆర్ఎంబి భేటీ


సమావేశాన్ని వాయిదా వేయాలని కోరిన ఏపీ ప్రభుత్వం

ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన కీలక సమావేశం

జల వివాదాలపై చర్చలకు మరోసారి బ్రేక్

తదుపరి తేదీపై త్వరలో స్పష్టత ఇస్తామన్న బోర్డు

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల వివాదాలపై చర్చించేందుకు నేడు జరగాల్సిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సమావేశం మరోసారి వాయిదా పడింది. మురసు తుపాను సహాయక చర్యల్లో అధికారులు నిమగ్నమై ఉన్నందున ఈ భేటీని వాయిదా వేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని బోర్డు ఆమోదించింది. తుపాను ప్రభావం వల్ల అధికారులు ప్రత్యక్షంగా లేదా వర్చువల్‌గా సమావేశానికి హాజరయ్యే పరిస్థితి లేదని ఏపీ ప్రభుత్వం బోర్డుకు వివరించింది. ఈ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న కేఆర్ఎంబీ, సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ఉభయ రాష్ట్రాల అధికారులు అందుబాటులోకి వచ్చిన అనంతరం తదుపరి తేదీని



వెల్లడిస్తామని బోర్డు స్పష్టం చేసింది. నిజానికి ఈ సమావేశం ఇప్పటికే పలుమార్లు వాయిదా పడుతూ వస్తోంది. తొలుత అక్టోబరు 1న, అనంతరం అక్టోబరు 26న నిర్వహించాలని భావించినప్పటికీ వీలుపడలేదు. గతంలో తెలంగాణ ముఖ్యమంత్రి పర్యటన కారణంగా వాయిదా పడగా, తాజాగా తుపాను పరిస్థితుల దృష్ట్యా మరోసారి వాయిదా పడింది. ఈ తాజా వాయిదాతో ఇరు రాష్ట్రాల మధ్య నెలకొన్న కీలకమైన కృష్ణా జలాల పంపిణీ, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నిర్వహణ, తాగునీటి అవసరాలకు నీటి కేటాయింపులు వంటి అంశాలపై చర్చలు మరోసారి నిలిచిపోయాయి. తదుపరి సమావేశం ఎప్పుడు జరుగుతుందనే దానిపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

ఆ ఐదే... సక్సెస్ ఫార్ములా...

విజయవాడ, నవంబర్ 5, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల సమరంలో టీడీపీ-జనసేన-బీజేపీల ఎన్డీయే కూటమి తిరుగులేని ప్రభంజనాన్ని సృష్టించింది. కార్పొరేషన్లు మొదలుకుని నగర పంచాయతీల వరకు రాష్ట్రవ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థల్లో కూటమి అభ్యర్థులు ఏకపక్ష విజయాలను నమోదు చేశారు. మరోవైపు ప్రధాన ప్రతిపక్షం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అతి కష్టం మీద కేవలం మూడు మున్సిపల్ చైర్మన్ పీఠాలకే పరిమితమై అస్తిత్వ సంక్షోభంలో కూరుకుపోయింది. సాధారణంగా అధికారం మారిన కొత్తలో స్థానిక సంస్థల ఎన్నికలు ఏకపక్షంగా ముగుస్తాయన్నది నాణేనికి ఒక వైపే, కానీ క్షేత్రస్థాయిలో కూటమి సాధించిన ఈ అపూర్వ స్వీప్‌కు కేవలం అధికార బలమే కారణం కాదు. పకడ్బందీ వ్యూహం, బలమైన ఐక్యత, ప్రజామోదం కలగలసిన ఐదు ప్రధాన అంశాలే కూటమి విజయ ధంకా మోగించడానికి దారితీశాయి.కూటమి విజయానికి ప్రథమ, ప్రధాన పునాది మూడు పార్టీల మధ్య ఉన్న తిరుగులేని ఐక్యత. సార్వత్రిక ఎన్నికల నాటి కలయిక కేవలం ఎన్నికల పొత్తు మాత్రమే కాదని, అది ఒక బలమైన భావజాల బంధమని మరోసారి రుజువైంది. ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుంచి సోషల్ మీడియా వేదికగా విపక్ష శ్రేణులు తీవ్రస్థాయిలో విష ప్రచారం సాగించాయి. జనసేన ఓటర్లు అసంతృప్తితో ఉన్నారని, ఆ ఓట్లు వైసీపీ వైపు మళ్లుతున్నాయంటూ పక్కా ప్లాన్‌తో రెచ్చగొట్టే యత్నాలు జరిగాయి. అయితే, కూటమి అగ్రనేతలు, క్షేత్రస్థాయి కేడర్ ఈ మైండ్ గేమ్‌ను, కుట్రలను ఇట్టే పసిగట్టారు. ఫలితంగా క్షేత్రస్థాయిలో ఓటు బదిలీ ఎలాంటి గందరగోళం లేకుండా నూటికి నూరు శాతం సాఫీగా జరిగిపోయింది. విపక్ష కుతంత్రాలు బెడిసికొట్టి, కూటమి బంధం మరింత పటిష్టమవడానికి ఈ ఎన్నికలు దోహదపడ్డాయి.పాత మూస రాజకీయాలకు స్వస్తి పలుకుతూ అభ్యర్థుల ఎంపికలో కూటమి ప్రదర్శించిన సాహసోపేత నిర్ణయాలు పట్టణ ఓటర్లను విశేషంగా ఆకర్షించాయి. దశాబ్దాలుగా పాతుకుపోయిన వారసత్వ, సంప్రదాయ నేతలకే పరిమితం కాకుండా.. జెన్-జీ తరంతో పాటు సాధారణ మధ్యతరగతి విద్యావంతులైన యువతీయువకులకు భారీగా టిక్కెట్లు కేటాయించారు. కార్పొరేషన్లు, మున్సిపల్ వార్డుల్లో కొత్త ముఖాలు, ప్రజల్లో మంచి గుర్తింపు ఉన్న యువ అభ్యర్థులు బరిలోకి దిగడంతో సహజంగానే పట్టణ ప్రాంతాల్లోని యూత్, విద్యావంతులైన ఓటర్లు కూటమి అభ్యర్థుల వైపు ఏకపక్షంగా మొగ్గు చూపారు. ఈ వ్యూహాత్మక మార్పు క్లీన్‌స్వీప్‌కు బలమైన చోదకశక్తిగా మారింది.పొత్తుల రాజకీయాల్లో స్థానిక స్థాయిలో సీట్ల సర్దుబాటు ఎప్పుడూ అత్యంత క్లిష్టమైన అంశమే. ఈ ఎన్నికల్లోనూ పలు డివిజన్లు, వార్డుల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకుల మధ్య ఆశావహుల తీవ్ర పోటీ, అసంతృప్తులు తలెత్తిన మాట వాస్తవమే. అయితే, ఏ ఒక్క నాయకుడూ వ్యక్తిగత విభేదాలతో తమ పార్టీల ఉమ్మడి ప్రయోజనాలకు గండి కొట్టే ప్రయత్నం చేయలేదు. సీనియర్ నాయకత్వం సకాలంలో జోక్యం చేసుకుని సమన్వయ కమిటీల ద్వారా అసమ్మతులను చల్లార్చడం, కేడర్ అంతా కూటమి విజయమే అంతిమ లక్ష్యం గా భావించి సమష్టిగా పనిచేయడం వల్ల ఎక్కడా క్రాస్ ఓటింగ్‌కు ఆస్కారం లేకుండా పోయింది. క్రమశిక్షణతో కూడిన ఈ సమన్వయం కూటమి ఓటు బ్యాంకును ఒక్కతాటిపై నిలిపింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో శాంతిభద్రతల ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది. గత ఐదేళ్ల పాలనలో కనిపించిన అరాచక సంస్కృతి, కక్షసాధింపులు, ఫ్యాక్షన్ భయాలు తొలిగిపోయి.. ప్రజలకు అసలైన మనశ్శాంతి లభించింది. ఎటువంటి రాజకీయ వేధింపులు లేని ప్రశాంత వాతావరణం, సుపరిపాలన ప్రజల్లో నమ్మకాన్ని నింపాయి. దీనికి తోడు రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థల ఆధునీకరణ, అమరావతి రాజధాని పనులు, నగరాల్లో మౌలిక వసతుల కల్పన వంటి అభివృద్ధి కార్యక్రమాలు జోరందుకోవడంతో.. కూటమి పాలనతోనే నగరాలకు భవిష్యత్తు అన్న బలమైన సంకేతం పట్టణ ప్రజల్లోకి బలంగా వెళ్లింది. ఈ ప్రశాంతతకే ఓటర్లు బ్యాలెట్ బాక్సుల ద్వారా జై కొట్టారు.కూటమి బలాలకు తోడుగా.. ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రదర్శించిన నైరాశ్యం, పూర్తి చేతకానితనం కూటమి పనిని మరింత సులువు చేసింది. సార్వత్రిక ఎన్నికల ఓటమి తర్వాత ఆ పార్టీ అగ్ర నాయకత్వం నుంచి క్షేత్రస్థాయి శ్రేణుల వరకు ఆత్మవిశ్వాసం పూర్తిగా అడుగంటింది. అనేక చోట్ల అసలు ఎన్నికల్లో పోటీ చేయడమే గొప్ప అన్నట్లుగా నిస్తేజంగా వ్యవహరించారు.

పరిషత్ ఎన్నికలు నిష్పక్షపాతంగా జరపాలి..

రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరిన వైసీపీ

ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్ తప్పనిసరి చేయాలని వినతి

మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అక్రమాలకు పాల్పడిందన్న వైసీపీ

రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించిన నేతలు

ఫిర్యాదులు చేసినా ఈసీ స్పందించడం లేదని ఆరోపణ

రాష్ట్రంలోజరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించాలని వైసీపీ డిమాండ్ చేసింది. ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు వెబ్‌కాస్టింగ్ నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ)ను కోరింది. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం విజయవాడలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ బృందంలో పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డితో పాటు పలువురు ముఖ్య నేతలు ఉన్నారు. అనంతరం లేళ్ల అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడిందని ఆరోపించారు. నామినేషన్ల ప్రక్రియ నుంచి కౌంటింగ్ వరకు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. వైసీపీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని, రీకౌంటింగ్ పేరుతో ఫలితాలను తారుమారు చేశారని ధ్వజమెత్తారు. ఏలూరు, డోన్, ఒంగోలు వంటి పలు ప్రాంతాల్లో భారీగా అక్రమాలు జరిగాయని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని, బ్యాలెట్ పత్రాలను సురక్షితంగా భద్రపరచాలని వారు డిమాండ్ చేశారు. అక్రమాలకు బాధ్యులైన అధికారులపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగా తమ పార్టీ నేతలపై అక్రమంగా బైండోవర్ కేసులు నమోదు చేయకుండా చూడాలని కోరారు. అక్రమాలపై ఇప్పటికే 15 సార్లు ఫిర్యాదులు చేసి, పెన్‌డ్రైవ్‌ల రూపంలో ఆధారాలు అందజేసినా ఎన్నికల కమిషన్ నుంచి సరైన స్పందన లేదని పార్టీ నేత నలమారు చంద్రశేఖర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష అభ్యర్థులకు రక్షణ కల్పించి, పోలీసుల వేధింపులకు అడ్డుకట్ట వేయాలని వారు ఎస్ఈసీని కోరారు.

సత్యకుమార్ కు షాక్

షో ఎక్కువ.. రియాల్టీ తక్కువ

అనంతపురం నవంబర్ 5, కూటమిలో ఉన్న బీజేపీకి తన బలమేంటో ఇప్పుడు తెలిసి వచ్చింది. ముఖ్యంగా బీరాలు పలికే మంత్రి సత్యకుమార్ కు అనంతపురం కార్పొరేషన్ కోల్పోవడం కోలుకోలేని దెబ్బ అని చెప్పాలి. తాను ధర్మవరంలో ఎమ్మెల్యేగా ఉంటూ అనంతపురం కార్పొరేషన్ లో కనీసం అభ్యర్థిని గెలిపించుకోలేక పోవడం మంత్రి సత్యకుమార్ పై పార్టీ నాయకత్వం కూడా గుర్రుగా ఉంది. కూటమి పార్టీల నేతలు, ఓటు బ్యాంకును సమన్వయం చేసుకోవడంలో సత్యకుమార్ ఘోరంగా విఫలమయ్యారన్న వాదన బలంగా వినిస్తుంది. సత్యకుమార్ యాదవ్ కు తన బలమేంటో తనకు తెలియదు. గాలి వాటాన గెలవడం కాదు. ప్రజల తీర్పు ఎలా ఉంటుందో అనంతపురం ప్రజలు ఇప్పుడు రుచి చూపించారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయినంత మాత్రాన లీడర్



అయపోరు. అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనం. ఇప్పటికైనా సత్యకుమార్ వాస్తవాలు తెలుసుకుని నేల మీద నడిస్తే వచ్చే ఎన్నికల నాటికి కొంతైనా పార్టీ మెరుగుపడుతుంది అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికల ఫలితాల్లో వైసీపీ విజయం సాధించడం కూటమి తరఫున ప్రచార బాధ్యతలు మోసిన మంత్రి సత్యకుమార్‌కు పెద్ద ఎదురుదెబ్బగా నిలిచింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ఈ స్థానాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నప్పటికీ, మేయర్ పీఠాన్ని వైసీపీ కైవసం చేసుకుంది. రాష్ట్రంలోని అన్ని చోట్ల గెలిచిన కూటమి అనంతపురంలో మాత్రం చతికలపడటానికి సత్యకుమార్ నాయకత్వమే కారణమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వాదనను ఆయనను అంగీకరించకపోవచ్చు. కుంటిసాకులు చెప్పొచ్చు. కానీ బీజేపీ ఓటమికి నైతిక బాధ్యతను మాత్రం సత్యకుమార్ తీసుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే ఓట్ల బదిలీ చేయించడంలో మంత్రిగా సత్యకుమార్ యాదవ్ సక్సెస్ కాలేకపోయారు. కూటమిలో ఉంటే గెలుస్తామన్న గుడ్డి నమ్మకం ఉంటే చాలదు. దానికి కావాల్సిన సోషల్ ఇంజినీరింగ్ తో పాటు అభ్యర్థి ఎంపిక, ప్రచారం వంటివి కూడా కీలకంగా మారతాయన్నది ఆయన గ్రహించాలి.. అనంతపురం కార్పొరేషన్ లో మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ తన సమీప బీజేపీ అభ్యర్థి అజేష్ యాదవ్‌పై 5,981 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ విజయాన్ని అధికారికంగా ధ్రువీకరించింది. ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని మేయర్ పీఠంపై కూర్చోబెట్టడమే లక్ష్యంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ నగరంలో స్వయంగా ఉండి ముమ్మర ప్రచారం నిర్వహించారు. సినీ నటుడు సాయికుమార్‌తో రోడ్ షోలు కూడా చేయించారు. అయితే, తీవ్ర పోటీ నడుమ ఫలితం భిన్నంగా రావడంతో రాజకీయంగా ఇది ఆయనకు గట్టి షాక్‌గా మారినట్లు విశ్లేషణలు వెలువడుతున్నాయి. మేయర్ స్థానాన్ని కోల్పోయినప్పటికీ, కార్పొరేషన్ పరిధిలోని డివిజన్లలో కూటమి మెరుగైన స్థానాలను సాధించింది. మొత్తం స్థానాల్లో కూటమి 37 స్థానాలను దక్కించుకుంది. టీడీపీ 30, జనసేన 6, బీజేపీ ఒక స్థానం గెలుచుకోగా, వైసీపీ 21 స్థానాల్లో విజయం సాధించింది.కూటమి భాగస్వామ్య పక్షాల మధ్య మేయర్ అభ్యర్థిత్వం మరియు సీట్ల సర్దుబాటు విషయంలో ఆశావహుల అంచనాలను సమతుల్యం చేయడంలో ఎదురైన సవాళ్లు, అంతర్గత విభేదాలు కూటమి మేయర్ అభ్యర్థి ఓటమికి దారితీశాయని విశ్లేషకులు భావిస్తున్నారు

ఏపీలో వార్ వన్ సైడే

విజయవాడ, నవంబర్ 5,ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ఊహించిన రీతిలోనే ఏకపక్ష తీర్పును ప్రతిబింబించాయి. మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు , నగర పంచాయతీలలో అధికార ఎన్డీయే కూటమి తన తిరుగులేని ఆధిపత్యంతో సునామీ తరహా విజయాన్ని నమోదు చేసుకుంది. సాధారణంగానే స్థానిక సంస్థల ఎన్నికలలో అధికారంలో ఉన్న పార్టీలకే అత్యధికంగా రూలింగ్ అడ్వాంటేజ్ లభిస్తుంది. ప్రభుత్వ యంత్రాంగం, నిధుల సాధికారత, వార్డుల అభివృద్ధిపై ఆశలు పట్టణ ఓటర్లను అధికార కూటమి వైపే నిలబడేలా చేశాయి. అయితే, కేవలం అధికార బలం మాత్రమే కాకుండా ఈ విజయం వెనుక అనేక లోతైన రాజకీయ సమీకరణాలు పనిచేశాయని భావిస్తున్నారు.ఈ ఘనవిజయానికి ప్రధాన బలమైన కారణాలలో మొదటిది అసెంబ్లీ ఎన్నికల దెబ్బ నుంచి వైఎస్సార్‌సీపీ కోలుకోలేకపోవడం. సార్వత్రిక ఎన్నికల ఓటమి అనంతరం ఆ పార్టీలో నెలకొన్న నైరాశ్యం, స్థానిక నాయకత్వాల్లో వచ్చిన స్పష్టమైన డీమోరలైజేషన్ క్షేత్రస్థాయి ఫలితాలపై పడింది. వైఎస్సార్‌సీపీ ద్వితీయ శ్రేణి నేతలు, కేడర్ ఆశించిన స్థాయిలో ఆర్థిక, నైతిక బలాన్ని అందించుకోలేకపోయారు. ప్రతిపక్షం తన శ్రేణులను ఎన్నికల వేడికి సిద్ధం చేసి ఓటర్లను బూత్‌లకు తరలించే సమర్థవంతమైన ఎలక్షన్ మేనేజ్‌మెంట్ లేకపోవడం వల్ల పట్టణాల్లో వ్యతిరేక ఓటు బ్యాంకు స్థిరీకరించబడలేదు.రెండవ బలమైన అంశం అధికార ఎన్డీయే కూటమి భాగస్వామ్య పక్షాల మధ్య కొనసాగుతున్న , రోజురోజుకూ మరింత బలపడుతున్న రాజకీయ సఖ్యత. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి టీడీపీ, జనసేన, బీజేపీలు సమన్వయాన్ని కాపాడుకుంటూ ముందుకు సాగాయి. సోషల్ మీడియా వేదికగా కూటమి పార్టీలు, ముఖ్యంగా టీడీపీ , జనసేన శ్రేణుల మధ్య విబేధాలు ఉన్నట్లు చూపుతూ, పొత్తును గండికొట్టేందుకు ఓ వర్గం ఎంతగానో ప్రయత్నించింది. కానీ ఆ డిజిటల్ నెరేటివ్‌లు లేదా దుష్ప్రచారాలు పట్టణ ఓటర్ల మూడ్‌ను ఏమాత్రం మార్చలేకపోయాయి. కూటమి నేతలు ఒకే సంకేతాన్ని పంపడం, వార్డు స్థాయిల్లోనూ సమన్వయంతో పోటీ పడటంతో అధికార వక్షానికి తిరుగులేని మెజార్టీ సొంతమైంది.అయితే, ఈ మున్సిపల్ ఫలితాలను రాబోయే అసెంబ్లీ లేదా సార్వత్రిక ఎన్నికల్లో ప్రజాభిప్రాయానికి ముందస్తు కొలమానంగా లేదా సూచికగా పరిగణించలేమని రాజకీయ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఎందుకంటే, స్థానిక ఎన్నికల ఓటింగ్ ప్రాధాన్యతలు ఎప్పటికీ వేరేగా ఉంటాయి. కార్పొరేషన్, మున్సిపల్ పోరులో నిత్యం కంటికి కనిపించే లోకల్ సమస్యలు, అభ్యర్థి వ్యక్తిగత సంబంధాలు, పారిశుధ్యం, వీధిదీపాలు, డ్రైనేజీ, స్థానికంగా లభించే ప్రభుత్వ ప్రాపకం ప్రాధాన్యత వహిస్తాయి. ఇక్కడ ఓటరు రాజకీయం కంటే తక్షణ అనుకూలతకే మొగ్గు చూపుతారు. అసెంబ్లీ లేదా పార్లమెంట్ సమరానికి వచ్చేసరికి ఓటరు ప్రాధాన్యతలు పూర్తిగా మారిపోతాయి. అక్కడ రాష్ట్రాభివృద్ధి, ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరు, పెద్ద ఎత్తున జరిగే సంక్షేమం, జాతీయ రాజకీయాలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఈ వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవడం అన్ని రాజకీయ పార్టీలకూ తెలుసు. కాబట్టి స్థానిక ఎన్నికలలో దక్కిన ఈ సునామీ విజయాన్ని చూసి ఎన్డీయే కూటమి అతివిశ్వాసానికి పోవడానికి ఎంత అవకాశాలు లేవో, అలాగే వైఎస్సార్‌సీపీ ఈ ఫలితాలను చూసి పూర్తిగా నిరాశలో కూరుకుపోవాల్సిన అవసరమూ లేదు.

లోకేష్ పకడ్బందీ వ్యూహం

గుంటూరు, నవంబర్ 5,స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే ముందస్తు సమయం నుంచి దాదాపు పది రోజుల పాటు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ఎక్కడా బహిరంగంగా కనిపించకపోవడంపై కొద్దిరోజుల క్రితం సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు, చర్చలు సాగాయి. క్షేత్రస్థాయి ప్రచారాల్లో ఆయన కనిపించకపోవడంతో ప్రత్యర్థులు దీనిపై రకరకాల వ్యాఖ్యానాలు చేశారు. అయితే, ఆ నిశ్శబ్దం వెనుక ఎంతటి పకడ్బందీ వ్యూహం దాగి ఉందో తెలిసిన వారికి మాత్రం అది ఆశ్చర్యం కలిగించలేదు. కెమెరాల ముందుకు రాకుండా నారా లోకేష్ రహస్య వార్ రూమ్‌లో కూర్చుని.. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాల్సిన ఎన్నికల మిషన్‌ను సూక్ష్మస్థాయిలో సిద్ధం చేయడంలోనే ఆ సమయాన్ని పూర్తిగా వెచ్చించారు. ప్రచార ఆర్భాటాల కంటే కూడా ఫలితాలను శాసించే సంస్థాగత ఎలక్షనీరింగ్ వ్యూహాన్ని రూపొందించడమే లక్ష్యంగా ఆయన తెరవెనుక మంత్రాంగం నడిపించారు.సాధారణంగా ఎన్నికలంటే సభలు, రోడ్‌షోలు, మైకుల హోరు మాత్రమే అనుకునే వారికి.. ఆధునిక రాజకీయాల్లో డాటా సైన్స్, క్షేత్రస్థాయి మేనేజ్‌మెంట్ ఎంతటి కీలక పాత్ర పోషిస్తాయో లోకేష్ కార్యాచరణ స్పష్టం చేసింది. ప్రతి మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ, నగర పంచాయతీల వారీగా స్థానిక సమీకరణాలను బేరీజు వేస్తూ అభ్యర్థుల ఎంపికలో ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. కూటమి భాగస్వామ్య పక్షాలైన జనసేన, బీజేపీలతో ఎక్కడా విభేదాలు రాకుండా సీట్ల సర్దుబాటు రూట్ మ్యాప్ తయారు చేయడం, బూత్ స్థాయి కమిటీలను అప్రమత్తం చేయడం, ఓటర్ల చేరికలు-జాబితాల పరిశీలన వంటిక్లిష్టమైన ప్రక్రియలను వార్ రూమ్ నుంచే స్వయంగా పర్యవేక్షించారు. ప్రణాళిక రచన మొదలుకుని అమలు వరకు ప్రతి అడుగూ పక్కాగా సాగిపోయేలా డిజిటల్ నెట్‌వర్క్‌ను అనుసంధానించారు.పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి నమోదు చేసిన చారిత్రాత్మక క్లీన్‌స్వీప్ వెనుక లోకేష్ అమలు చేసిన ఈ మాస్టర్ ప్లాన్ అత్యంత కీలకంగా నిలిచింది. క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్ మధ్య ఎలాంటి గందరగోళం లేకుండా ఓట్ ట్రాన్స్‌ఫర్ విజయవంతంగా జరగడం, జెన్-జీ సహా కొత్త ముఖాలకు టిక్కెట్లు దక్కడం, అసమ్మతి తలెత్తిన చోట తక్షణమే సమన్వయం కుదరడం.. ఇవన్నీ లోకేష్ వార్ రూమ్ వ్యూహాల ఫలితమేనని స్పష్టమవుతోంది. ప్రత్యర్థులు అనవసర రాజకీయ విమర్శలు, వివాదాల్లో మునిగిపోయిన వేళ.. నిశ్శబ్దంగా తన పని తాను చేసుకుంటూ ఎన్నికల యంత్రాంగాన్ని విజయతీరాలకు నడిపించడంలో ఆయన ప్రదర్శించిన వ్యూహాత్మక చాతుర్యం ప్రతిపక్షాలకు కనీసం కోలుకునే అవకాశం కూడా ఇవ్వలేదు.మైకుల ముందు హంగామా చేసే నాయకులు కొందరైతే.. తెరవెనుక ఉండి మొత్తం రాజకీయ ముఖచిత్రాన్ని తిరగరాయగల వ్యూహకర్తలు అరుదుగా ఉంటారు. ఆ కోణంలో చూస్తే కూటమి సాధించిన ఈ అఖండ మున్సిపల్ విజయంలో నారా లోకేష్ నిజమైన సైలెంట్ హీరో గా నిరూపించుకున్నారు. గతంలో అసెంబ్లీ ఎన్నికల నాటి నుంచే పార్టీ ఎన్నికల వ్యూహాలను కార్పొరేట్ స్థాయిలో నడిపిస్తూ వస్తున్న ఆయన. ఈ స్థానిక పోరులోనూ తనదైన ఎలక్షనీరింగ్ ముద్ర వేసి తిరుగులేని ఫలితాన్ని రాబట్టారు. ప్రచారం లేకపోయినా ఫలితాలే మాట్లాడాలన్నట్లుగా లోకేష్ సాగించిన ఈ నిశ్శబ్ద మిషన్.. భవిష్యత్ ఎన్నికల సమరాలకు కూడా కూటమికి ఒక తిరుగులేని విజయ నమూనాగా నిలిచింది.



రాయలసీమకే పరిమితమైన వైసీపీ

కర్నూలు, నవంబర్ 5, వైసీపీ ఇంకా కోలుకోలేదు. మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ ఓటమి అనేక కారణాలు వెతుక్కోవచ్చు. కానీ రాష్ట్రమంతటా ఒకే కారణం కనిపించలేదు. రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో నామినేషన్లను అడ్డుకోవడం, పోలింగ్ కేంద్రాల వద్ద ఏజెంట్లను అనుమతించకపోవడం, తమకు అనుకూలురైన ఓటర్లను నిలిపేయడం వంటి కారణాలు జరిగి ఉండవచ్చు. కానీ కోస్తాంధ్ర, రాయలసీమలో ఏం జరిగినట్లు? అక్కడ ఎందుకు వైసీపీ చతికలపడినట్లు? ఈ ఒక్క ఆలోచన జగన్ చేస్తే చాలు తాము చేసే తప్పిదాలు నరిచేసుకునే వీలుంటుందని వైసీపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఉత్తరాంధ్ర, కోస్తాంధ్రలోనూ వైసీపీకి ఓట్లు పడకపోవడం ఆలోచించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. విశాఖ, విజయనగరం, విజయవాడ, గుంటూరు నెల్లూరు కార్పొరేషన్లలో ఓటమి పాలవ్వడం ఖచ్చితంగా లోపమెక్కడున్నది తెలుసుకోవాల్సి ఉంటుంది 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో రాయలసీమతో పోలిస్తే ఉత్తరాంధ్ర లోనివిశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయానికి స్పష్టమైన ప్రాంతీయ, వ్యూహాత్మక కారణాలు ఉన్నాయి. 2019లో ఈ ప్రాంతంలో 28 స్థానాలు గెలుచుకున్న వైసీపీ, ఈ ఎన్నికల్లో చావుదెబ్బ తింది.వైసీపీ ప్రభుత్వం విశాఖపట్నాన్ని పరిపాలనా రాజధానిగా మారుస్తామని పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. అయితే, ఇది కేవలం రాజకీయ ప్రకటనలకే పరిమితమై, క్షేత్రస్థాయిలో ఎలాంటి శాశ్వత అభివృద్ధి లేదా సచివాలయాల తరలింపు జరగకపోవడంతో ఉత్తరాంధ్ర ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. అంతేకాకుండా, రుషికొండ నిర్మాణాలపై వివాదాలు, భూ ఆక్రమణల ఆరోపణలు నగర ఓటర్లలో ప్రతికూల ప్రభావాన్ని చూపాయి. అధికార పక్షం పై వైసీపీ చేసిన ఆరోపణలు కూడా ప్రజలు విశ్వసించలేదు. టీడీపీ విశాఖ మేయర్ స్థానాన్ని ఇంత వరకూ గెలవలేదు. తొలి సారి గెలిచిందంటే వైసీపీపై నమ్మకంలేకపోవడం వల్లనేనన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఉత్తరాంధ్ర మొదటి నుండి వెనుకబడిన కులాల కు గట్టి పట్టున్న ప్రాంతం. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఇక్కడి ప్రధాన సామాజిక వర్గాలను ఏకం చేయడంలో విజయవంతమైంది. పవన్ కళ్యాణ్ ప్రభావంతో కాపు ఓట్లు, చంద్రబాబు వ్యూహాలతో బీసీ ఓటర్లు అంటే ముఖ్యంగా తూర్పు కాపు, వెలమ, గవర, కాళింగ సామాజిక వర్గాలు పూర్తిగా కూటమి వైపు మళ్లడం వైసీపీకి పెద్ద మైనస్ అయింది.ఉత్తరాంధ్ర యువత ఉపాధి కోసం విశాఖపట్నంలోని ఐటీ హబ్స్, ఫార్మా రంగాన్ని నమ్ముకుంటారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో కొత్తగా పెద్ద పరిశ్రమలు రాకపోవడం, విశాఖ ఐటీ హిల్స్ నెమ్మదించడం యువతలో అసంతృప్తి నింపింది. కూటమి ప్రకటించిన "జాబ్ క్యాలెండర్" హామీలు, మెగా డీఎస్సీ ప్రకటనలు యువతను ఆకర్షించాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశాన్ని కూడా స్థానిక కార్మిక వర్గం సీరియస్‌గా తీసుకుంది.



స్లిమ్ గా కావాలని చూస్తున్నారా? అయితే కొబ్బరినూనె మ్యాజిక్ ట్రై చెయ్యండి!



ఆరోగ్యంగా ఉండాలని ఎవరి కోరుకోరు? ఈ భూమి మీద ఉన్న ప్రతి ఒక్కరు ఆరోగ్యంగాను, అందంగా ఉండాలని కోరుకుంటారు. అంతేకాదు నాజుగ్గా ఉండాలని కూడా కోరుకుంటారు. అటువంటివారు బరువు తగ్గడం కోసం ఎన్నెన్నో చేస్తూ ఉంటారు. జిమ్ కు వెళ్లడం, డైట్ ఫాలో అవ్వడం ఇలా ఎన్ని చేసినప్పటికీ మంచి ఫలితం రాదు అటువంటివారు కొబ్బరినూనె మీ శరీరంపైన బరువు తగ్గడం కోసం చేసే మ్యాజిక్ తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు. కొబ్బరినూనెలో ఫుల్ పోషకాలు కొబ్బరి నూనెలో చాలా పోషకాలు ఉంటాయి. కొబ్బరి నూనె శరీరానికి కావలసిన ఎన్నో మంచి గుణాలతో సమ్మిళితమై ఉంటుంది. కొబ్బరి నూనెలో మోనో అన్సాచ్యురేటెడ్ కొవ్వు ఆమ్లాలు చాలా ఉంటాయి. ఇవి ఆహారంలో అదనపు కొలెస్ట్రాల్ ను తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. సహజంగా కొబ్బరి నూనె జుట్టు ఆరోగ్యానికి మాత్రమే ఉపయోగిస్తారు కానీ వంటకు కొబ్బరి నూనెను ఉపయోగించడం ఎంతో మంచిది. బరువు తగ్గాలంటే కొబ్బరి నూనె ఇలా తీసుకోవాలి చాలా ఆరోగ్యకరమైన కొబ్బరి నూనె వినియోగం వల్ల బరువు బాగా తగ్గే అవకాశం ఉంటుంది. కొబ్బరి నూనెను పరగడుపున తీసుకుంటే నెలరోజుల్లో మీ శరీరంలో చాలా మంచి మార్పు వస్తుంది. కొబ్బరినూనె బొద్దు కొవ్వును తగ్గిస్తుందని చెప్తారు.బరువు తగ్గాలనుకునేవారు కొబ్బరినూనెను ఏ విధంగా తీసుకోవాలి అంటే ఖాళీ కడుపుతో ప్రతిరోజు ఒక టీ స్పూన్ కొబ్బరి నూనె తాగడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది. కొబ్బరి నూనెతో చర్మం కాంతివంతం కొవ్వు త్వరగా తగ్గుతుంది. గోరువెచ్చని నీటిలో ఒక స్పూన్ కొబ్బరినూనె కలుపుకుని తాగినా మంచి ప్రయోజనం ఉంటుంది. దీనిని ప్రతిరోజు కచ్చితంగా పాటించటం వల్ల శరీరంలో పేరుకుపోయిన చెడు కొవ్వు నుండి విముక్తి లభిస్తుంది. ఒకే నెలలో మూడు కిలోల వరకు బరువు తగ్గడానికి అవకాశం ఉంటుంది. కొబ్బరినూనె మన చర్మాన్ని కాంతివంతం చేస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. కొబ్బరినూనె ఇలా తీసుకున్నా లాభమే మనం తినే ఆహారంలో ఉండే చెడు కొవ్వులు మన శరీరంలో పేరుకుపోయి బరువు పెరగడానికి కారణమవుతాయి. అయితే కొబ్బరి నూనెలో ఉండే ట్రై గ్లిజరైడ్స్ ఇతర కొవ్వుల కంటే ఆరోగ్యకరంగా ఉంటాయి. ఇక కొబ్బరి నూనెను తేనెతో కలిపి రోజుకు మూడు నాలుగు సార్లు తీసుకోవడం కూడా ప్రయోజనం ఇస్తుంది.

అందంతో పాటు ఆరోగ్యం కావాలంటే ఈ జ్యూస్ తాగండి!



సహజంగా ఆకుకూరల్లో లభించే పోషకాలు, మిటమిన్లు ఇతర ఏ కూరగాయల్లోనూ అంతగా లభించవు. ఆకు కూరలు తినడం ఆరోగ్యానికి మంచిది అని డాక్టర్లు చెబుతుంటారు..మరి అవే ఆకు కూరలను జ్యూస్ చేసుకొని తాగితే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఆకుకూరలలో పాలకూరకు ఒక ముఖ్యమైన స్థానం ఉంది. పాలకూర పుష్కలంగా పోషకాలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. పాలకూర జ్యూస్ తో ఈ సమస్యలకు చెక్ పాలకూరను జ్యూస్ చేసుకొని తాగడం వలన మనకు పుష్కలంగా యాంటీ ఆక్సిడెంట్లు కావలసినన్ని లభిస్తాయి.. ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందించడానికి ఉపయోగపడతాయి ,చర్మం పొడిబారకుండా ,ముడతలు రాకుండా కాపాడతాయి. పాలకూరలో మిటమిన్ ఏ కంటి చూపు సమస్య ఉన్నవారికి, రే చీకటితో బాధపడేవారికి ఉపయోగపడుతుంది . కాబట్టి పాలకూర జ్యూస్ తాగడం వలన ఈ సమస్యకు చెక్ పెట్టొచ్చు. పాలకూర జ్యూస్ తో హైబీపీ నియంత్రణ పుట్టిన పసి పిల్లలకు పాలిచ్చే తల్లులకు పాల ఉత్పత్తి పెరగడం కోసం పాలకూర జ్యూస్ తాగితే ప్రయోజనం ఉంటుంది. పాలకూర జ్యూస్ వలన పాల ఉత్పత్తి పెరుగుతుంది.. పాలకూర జ్యూస్ తాగడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందడమే కాకుండా రక్తపోటు సమస్యతో బాధపడేవారికి ఉపశమనం కలుగుతుంది. పాలకూరలో పొటాషియం, మెగ్నీషియం , ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి . ఇది హైపర్ టెన్షన్ ను తగ్గిస్తుంది గుండె ఆరోగ్యానికి పాలకూర జ్యూస్ మెదడు పనితీరుని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని అరికడుతుంది. కాలేయ వ్యాధులను దూరం చేస్తుంది. మలబద్దక సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది.పాలకూర జ్యూస్ ను డైలీ కాకపోయిన్ వారంలో ఒకటి రెండు సార్లు తాగితే క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు ముందుగానే జాగ్రత్త పడొచ్చని వైద్య నిపుణులు చెప్తున్నారు. పాలకూర జ్యూస్ తాగటం గుండె సంబంధిత వ్యాధుల నుండి విముక్తి కలిగిస్తుంది. పాలకూర జ్యూస్ తో అందం, ఆరోగ్యం పాలకూర జ్యూస్ తో చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. జుట్టుకు బలం చేకూరుతుంది. జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది.త్వరగా వృద్ధాప్య ఛాయలు రాకుండా ఉంటాయి. పాలకూర జ్యూస్ మన చర్మం ముడతలు రాకుండా చేస్తుంది.అందం, ఆరోగ్యం రెండింటినీ ఇచ్చే పాలకూరను జ్యూస్ రూపంలోనూ, స్మూతీ రూపంలోనూ చేసుకుని తీసుకుంటే మంచిది.

తరచూ శుభ్రం చేయకూడని శరీరభాగాలివే!

ప్రతి ఒక్కరు శుభ్రంగా ఉండాలి. అయితే శుభ్రత పేరుతో పొద్దుకు పది సార్లు స్నానం చేసేవారు ఉంటారు. ఇది ఏమాత్రం మంచిది కాదని చెబుతున్నారు వైద్యనిపుణులు. మన శరీరంలో కొన్ని భాగాలను ఎక్కువగా శుభ్రం చేయకూడదని, వాటికి ఎక్కువగా శుభ్రం చేయడం వల్ల అనేక అనారోగ్యసమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుందని, ఆయా శరీరభాగాల సెన్సిటివిటీ పెరుగుతుందని చెబుతున్నారు. మరి ఎటువంటి శరీరభాగాలను ఎక్కువ శుభ్రం చేయకూడదనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ముఖాన్ని పదేపదే కడుగుతున్నారా? చాలామంది ముఖం తెల్లగా ఉండాలని, నిగారింపును సొంతం చేసుకోవాలని పదేపదే ముఖాన్ని సబ్బుతో రుద్దుతూ కడుగుతూ ఉంటారు. ఇలా ముఖాన్ని పదేపదే శుభ్రం చేయడం మంచిది కాదు. రోజుకు రెండు సార్లు ముఖం కడుక్కుంటే సరిపోతుంది కానీ తరచూ ముఖాన్ని స్క్రబ్ చేయడం వల్ల ధర్మంలో ఉన్న సహజ నూనెలు తొలగిపోయి ముఖం అందవిహీనంగా తయారవుతుంది. కనుక ముఖాన్ని పదేపదే ఎక్కువసార్లు రుద్ది శుభ్రం చేయకండి.“ ఈ శరీర భాగాన్ని ఎక్కువ శుభ్రం చేస్తే జరిగేదిదే ఇక ముక్కు లోపలి భాగాన్ని కూడా మనం ఎక్కువసార్లు శుభ్రం చేయకూడదు. ముక్కు లోపలి భాగంలో గాలిని శుభ్రపరిచే తేమను అందించే ఒక పొర ఉంటుంది. దీనిని ఊరికే ఎక్కువసేపు నీళ్లతో శుభ్రం చేస్తే ఈ పొర దెబ్బతిని, శుభ్ర పరిచే ఫిల్టర్ దెబ్బ తింటుంది. దీనివల్ల గాలిలో ఉన్న దుమ్ము చూడు ఈజీగా లోపలికి వెళుతుంది. ఈ శరీర భాగం విషయంలో జాగ్రత్త ఇక ఎక్కువగా శుభ్రం చేయకూడని శరీర భాగాలలో జననేంద్రియాలు కూడా ఒకటి. ఇవి చాలా సున్నితంగా ఉంటాయి. ఎక్కువసేపు సబ్బుతో రుద్దుతూ, నీళ్లతో తరచూ శుభ్రం చేస్తే దానికి ఉండే పీహెచ్ స్థాయిలు దెబ్బతింటాయి. సాధారణంగా ఒకటి రెండుసార్లు జననేంద్రియాలను శుభ్రం చేసుకోవచ్చు. కానీ పదే పదే సబ్బు రుద్దుతూ జననేంద్రియాలను శుభ్రం చేయడం మంచిది కాదు.ఎక్కువ శుభ్రం చేయకూడని శరీర భాగాలివే చాలామంది పాదాల మధ్య భాగంలోనూ, కంటి చుట్టూ ఉన్న ప్రాంతాన్ని తరచూ శుభ్రం చేస్తూ ఉంటారు. ఇలా శుభ్రం చేయడం కూడా మంచిది కాదు. కంటి చుట్టూ ఉన్న ప్రాంతాన్ని ఎక్కువసేపు నీటితో శుభ్రం చేస్తే ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది పాదాల మధ్య భాగం కూడా చాలా సున్నితంగా ఉంటుంది. దానిని కూడా ఎక్కువసేపు రుద్దుతూ శుభ్రం చేయకూడదు. ఎక్కువసేపు రుద్దితే మురికి పోతుందని అనుకుంటే అది పొరపాటు. శరీరంలోని భాగాలను వాటి సున్నితత్వాన్ని దృష్టిలో పెట్టుకుని మాత్రమే శుభ్రం చేసుకోవాలి.



బియ్యం తింటున్నారా? ఇది తెలిస్తే అస్సలే తినరు!



చాలామందికి బియ్యం తినే అలవాటు ఉంటుంది. ఇంట్లో ఎన్ని తినే ఆహార పదార్థాలు ఉన్నప్పటికీ వారి మనసు బియ్యం మీదనే పోతూ ఉంటుంది. అటు ఇటు తిరుగుతూ కాసిన్ని బియ్యాన్ని నోట్లో వేసుకుని తింటూ ఉంటారు. కానీ ఇళ్లల్లో పెద్దవాళ్లు బియ్యం తినకూడదని పదేపదే చెబుతారు. అయితే ఈ విధంగా బియ్యాన్ని తినడం వల్ల ఏం జరుగుతుంది? బియ్యం తినే అలవాటు ఈ లోపంతోనే ఎందుకు మన పెద్దవాళ్లు బియ్యం తినకూడదని పదే పదే చెబుతారు? అసలు వద్దన్నా వాళ్ళు బియ్యం ఎందుకు తింటారు? అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. చాలామందిలో ఎవరు వద్దన్నా సరే బియ్యం తిని అలవాటు ఉంటుంది. పోషకాహార లోపం వల్లే ఈ సమస్య ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఐరన్ డెఫిషియన్సీ వల్ల, విటమిన్ బి12 శరీరంలో తక్కువగా ఉండడం వల్ల బియ్యాన్ని తినాలని చాలామంది ఫీల్ అవుతూ ఉంటారు “మజ్జిగన్నంలో పచ్చి ఉల్లిపాయ తింటున్నారా? ఇది తెలుసుకోండి” బియ్యాన్ని నేరుగా తింటే జరిగేదిదే బియ్యంలో మన శరీరానికి కావలసిన విటమిన్లు, ఖనిజాలు, క్యాల్షియం, ఫైబర్, ఐరన్, థియామిన్, రిబో ఫ్లేవిన్ తో సహా ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. అయితే బియ్యాన్ని పచ్చిగా తింటే మాత్రం అది ఏమాత్రం మనకు ఆరోగ్యాన్ని ఇవ్వదు. వండుకోకుండా బియ్యాన్ని నేరుగా తింటే ఎన్నో వ్యాధుల బారిన పడాల్సి వస్తుంది. వండుకోకుండా బియ్యాన్ని తినడం వల్ల జీర్ణ సమస్య వస్తుంది. బియ్యం తినే వారిలో ఈ అనారోగ్య సమస్యలు కడువునొప్పితో బాధపడాల్సి వస్తుంది. బియ్యాన్ని నేరుగా తినడం వల్ల శారీరకంగా అలసట, బలహీనత వంటి సమస్యలు వస్తాయి. బియ్యం లో లెక్టిన్ అనే మూలకం ఎక్కువ మొత్తంలో ఉండడం వల్ల ఇది కడుపు ఉబ్బరాన్ని, మలబద్దకాన్ని, కడువునొప్పి వంటి సమస్యలను కలిగిస్తుంది. బియ్యం ప్రేగు కదలికలలో ఇబ్బందిని కలిగిస్తుంది. బియ్యాన్ని నేరుగా తినడం వల్ల మూత్రపిండాల సమస్యలు వస్తాయి.ఉనీజూజీశ్రీ ఎజీతీఎజీ: రామ్ గోపాల్ వర్మకు మూడు నెలల జైలు శిక్ష..! 5 5 నీరసం, రక్త హీనత సమస్యలతో ఇబ్బంది బియ్యం సులభంగా జీర్ణం కాదు కాబట్టి వీటిని తింటే వాంతులు, విరోచనాలు అయ్యే అవకాశం కూడా ఉంది..ఇక వీరు బియ్యం తినడం వల్ల రక్తంలోని తెల్ల రక్త కణాలు చనిపోతాయి. ముఖం పాలిపోతుంది. ఎప్పుడూ నీరసంగా డల్ గా తయారవుతారు. బియ్యం తినేవారిలో ఉత్సాహం లోపిస్తుంది. రక్తహీనత సమస్య వస్తుంది.

రాత్రిపూట భోజనం చేయకుండా టిఫిన్ తింటున్నారా? ఇది తెలుసుకోండి!

ప్రస్తుత రోజుల్లో భోజనం చేయడాన్ని చాలామంది తగ్గించే స్తున్నారు. బిర్యానీలు అందుబా టులోకి వచ్చిన తర్వాత సమయవే ళలు లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు బిర్యానీలు.. అందులోను మాంసాహార బిర్యానీలు లాంగించేసి అనారోగ్యాలకు గురవుతున్నారు. కొంతమంది సమయం లేదని, మరికొందరు డైటింగ్ అంటూ రాత్రిపూట భోజనం మానేసి టిఫిన్ తింటుంటారు. ఆరోగ్య పరంగా ఇది చాలా క్లిష్టమైన విషయం. దీనివల్ల ప్రయోజనాలేమిటి? నష్టాలేమిటి? అనే విషయాలను తెలుసుకుందాం. భోజనం మానేయడంవల్ల కలిగే లాభాలు బరువు తగ్గడానికి సహాయపడుతుంది... రాత్రిపూట తినే ఆహారం సాధారణంగా జీర్ణం కాకుండా కొవ్వుగా మారిపోతుంది. అందుకే రాత్రి భోజనం మానేయడం వల్ల కొంతమేర బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మెరుగైన నిద్ర... రాత్రి భోజనం చేయకుండా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థ పనిభారం తగ్గుతుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది...“ప్రతిరోజు సబ్బుతోనే స్నానం చేస్తున్నారా?... ఇది తెలుసుకోండి!” రాత్రిపూట భోజనం మానేయడం వల్ల కలిగే నష్టాలు శక్తి లేకపోవడం... రోజంతా పనిచేసిన తర్వాత శరీరానికి శక్తి అవసరం. రాత్రి భోజనం మానేస్తే శరీరానికి కావాల్సిన శక్తి లభించదు.



దీంతో మరుసటి రోజు ఉదయం నీరసంగా అనిపించవచ్చు. జీర్ణ సమస్యలు... రాత్రిపూట భోజనం మానేస్తే అజీర్తి, ఆమ్లం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. పోషకాల లోపం... రాత్రి భోజనంలో అవసరమైన పోషకాలు లభించకపోతే శరీరానికి పోషకాల లోపం ఏర్పడుతుంది. రాత్రిపూట తేలికపాటి టిఫిన్ తీసుకోవడం మంచిది. ఏమేం తినాలి.. ఏమేం తినకూడదంటే ఒక గ్లాస్ పాలు తాగాలి. గుడ్డు తింటే మంచిది. మొక్కజొన్న, ఫ్రూట్ సలాడ్, మొక్కజొన్న రొట్టె లాంటివి తినొచ్చు. కారంగా ఉన్న ఆహారం, ఎక్కువగా నూనె వాడిన ఆహారం, మసాలా ఆహారం, చక్కెర అధికంగా ఉన్న ఆహారం తీసుకోకూడదు. రాత్రి 7.00 గంటల తర్వాత తినడం మంచిది కాదు. తక్కువ పరిమాణంలో తినడంతోపాటు త్వరగా జీర్ణమయ్యే ఆహారాన్ని తినాలి. రాత్రిపూట భోజనం చేయడం లేదా మానేయడం అనేది వ్యక్తిగత నిర్ణయం.



రిటైర్మెంట్ ప్రకటించిన క్రిస్టియానో రొనాల్డో!

ఫుట్‌బాల్ దిగ్గజం, పోర్చుగల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో అంతర్జాతీయ కెరీర్‌కు వీడ్కోలు పలికాడు. ఫుట్‌బాల్ అత్యున్నత పురస్కారమైన బాలన్ డీ ఓ ఆర్‌ను ఐదు సార్లు అందుకున్న రొనాల్డో.. తన 23 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌కు గుడ్ బై చెబుతూ సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను పంచుకున్నాడు.పోర్చుగల్ ఫుట్‌బాల్ టీమ్ యూరో 2016 ట్రోఫీని గెలుచుకోవడంలో రొనాల్డో కీలక పాత్ర పోషించాడు. పోర్చుగల్ తరఫున 234 మ్యాచ్‌లు ఆడిన రొనాల్డో 146 గోల్స్ చేశాడు. అంతర్జాతీయ ఫుట్‌బాల్ చరిత్రలోనే అత్యధిక గోల్స్‌తో పాటు అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా రొనాల్డో రికార్డ్ సాధించాడు. ఫిఫా ప్రపంచకప్ 2026 తర్వాత అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు బ్రేక్ ఇచ్చిన 41 ఏళ్ల రొనాల్డో చివరకు ఏడో నంబర్ జెర్సీని వీడుతున్నట్లు ప్రకటించాడు.'పోర్చుగల్ ప్రజలకు..నా ఏడో నెంబర్ జెర్సీని తిరిగి ఇచ్చే సమయం ఆసన్నమైంది. ఈ జెర్సీ కేవలం నాకే సొంతమని నేను ఎప్పుడూ అనుకోలేదు. కానీ గత 23 ఏళ్లుగా ఈ జెర్సీని ధరించే అవకాశం.. పోర్చుగల్‌కు ప్రాతినిధ్యం వహించే గొప్ప గౌరవం నాకు లభించాయి.ఈ జెర్సీని భవిష్యత్తు తరానికి అందించే సమయం వచ్చింది. ఇది ఏం సులువైన నిర్ణయం కాదు. ఎందుకంటే కొన్ని నిర్ణయాలను కేవలం ఆలోచనతోనే తీసుకోలేం.. హృదయంతో కూడా తీసుకోవాల్సి ఉంటుంది. ఆగస్ట్ 2003లో మొదలై నా జీవితాన్ని శాశ్వతంగా మార్చివేసిన ఈ అద్భుత ప్రయాణం ఇక్కడితో ముగిసింది.'అని రొనాల్డో ఆ వీడియోలో పేర్కొన్నాడు.



18 ఏళ్ల కోహ్లీ కెరీర్‌లోనే కాదు.. వరల్డ్ బెస్ట్ క్రికెట్ ఇన్నింగ్స్ అది!

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ నేటి(2026 నవంబర్ 5)తో 38వ ఏట అడుగుపెడుతున్నాడు. ఈ సందర్భంగా విరాట్ కోహ్లీకి బర్త్‌డే విషెస్ పోటెత్తుతున్నాయి. ఏ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ కదిలించినా.. కోహ్లీ బర్త్‌డే పోస్టే కనిపిస్తోంది. సినీ, రాజకీయ, క్రీడా, వ్యాపార ప్రముఖలతో పాటు సాధారణ అభిమాని వరకు విరాట్ కోహ్లీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. వాట్సాప్, ఫేస్ బుక్, ఇన్‌స్టా స్టేటస్‌లో కోహ్లీకి బర్త్ డే విషెస్ తెలియజేస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు.ఈ సందర్భంగా విరాట్ కోహ్లీ ఆడిన వరల్డ్ బెస్ట్ ఇన్నింగ్స్‌ను నెమరవేసుకుంటున్నారు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2022 టోర్నీలో పాకిస్థాన్‌పై విరాట్ కోహ్లీ(53 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 82 నాటౌట్) ఆడిన అజేయ ఇన్నింగ్స్ క్రికెట్ చరిత్రలోనే అత్యుత్తమ ఇన్నింగ్స్‌గా నిలిచిపోయింది.ఏమాత్రం విజయవకాశాలు లేని ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శనతో ఒంటి చేత్తో భారత్‌ను గెలిపించాడు. కోహ్లీ ప్రదర్శనకు ఫిదా అయిన అప్పటి కెప్టెన్ రోహిత్ శర్మ.. మైదానంలోకి పరుగెత్తుకొచ్చి మరీ అతన్ని భుజాలపైకి ఎత్తుకున్నాడు. విరాట్ కోహ్లీ బర్త్ డే సందర్భంగా ఈ ఫొటోను నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు.ఆస్ట్రేలియాలోని ఐకానిక్ మెల్‌బోర్న్ స్టేడియం వేదికగా జరిగిన ఆ ప్రపంచకప్ లీగ్ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 159 పరుగులు చేసింది. షాన్ మసూద్(52 నాటౌట్), ఇఫ్తికర్ అహ్మద్(51) హాఫ్ సెంచరీలతో రాణించారు.అనంతరం లక్ష్యఛేదనకు దిగిన భారత్ 31 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో హార్దిక్ పాండ్యా(40)తో కలిసి విరాట్ కోహ్లీ జట్టును ఆదుకున్నాడు. చివరి 12 బంతుల్లో భారత్ విజయానికి 31 పరుగులు అవసరం కాగా.. హ్యారీ రౌఫ్ వేసిన 19వ ఓవర్‌లో చివరి రెండు బంతులను సిక్స్‌లుగా మలిచిన కోహ్లీ.. భారత శిబిరంలో ఆశలు రేకెత్తించాడు. కానీ 144 పరుగుల జట్టు స్కోర్ వద్ద ఆఖరి ఓవర్ తొలి బంతికి హార్దిక్ పాండ్యా క్యాచ్ ఔటయ్యాడు. దాంతో 113 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.చివరి ఐదు బంతుల్లో భారత్ విజయానికి 16 పరుగులు అవసరం కాగా.. గెలుపు కష్టమేనని అంతా అనుకున్నారు. క్రీజులోకి వచ్చిన దినేష్ కార్తీక్ సింగిల్ తీయగా.. అనంతరం కోహ్లీ స్విక్ డబుల్ తీసాడు. చివరి 3 బంతుల్లో 13 పరుగులు చేయాల్సి ఉండగా.. నవాజ్ వేసిన ఫుల్‌టాస్‌ను కోహ్లీ సిక్సర్‌గా తరలించాడు. ఈ బంతిని అంపైర్ నోబాల్‌గా ప్రకటించడం భారత్‌కు కలిసొచ్చింది. మరుసటి బంతిని నవాజ్ వైడ్ వేయగా.. తర్వాతి బంతికి కోహ్లీ వేగంగా 3 పరుగులు చేశాడు. చివరి రెండు బంతులకు రెండు పరుగులు చేయాల్సిన పరిస్థితుల్లో ఐదో బంతికి దినేష్ కార్తీ స్టంపౌటయ్యాడు.దాంతో ఉత్కంఠ తారా స్థాయికి చేరింది. చివరి బంతికి రెండు పరుగులు చేయాల్సిన స్థితి.. నవాజ్ వేసిన బంతికి అశ్విన్ ముందుకు జరిగాడు. దాంతో అంపైర్ వైడ్ ఇవ్వగా.. ఆఖరి బంతికి అశ్విన్ సింగిల్ తీసి విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. దాంతో భారత ఆటగాళ్లు ఎగిరి గంతేసారు. మ్యాచ్ ఆసాంతం ఆధిపత్యం చెలాయించిన పాకిస్థాన్ చివర్లో కోహ్లీ దెబ్బకు ఓటమికి తలవంచింది. విరాట్ కోహ్లీ కెరీర్‌తో పాటు క్రికెట్ చరిత్రలోనే ఇది బెస్ట్ ఇన్నింగ్స్‌గా నిలిచిపోయింది. విరాట్ కోహ్లీ కూడా ఇదే తన బెస్ట్ ఇన్నింగ్స్ అని తెలిపాడు. ఐసీసీ ఫ్యాన్స్ ఓటింగ్ కాంటెస్ట్‌లో కూడా బెస్ట్ ఇన్నింగ్స్‌గా ఇది నిలిచింది.



అతన్ని బెంచ్‌కే పరిమితం చేయడం టీమిండియాకు మంచిది కాదు: అంబటి రాయుడు



టీమిండియా సీనియర్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు తుది జట్టులో చోటు కల్పించాలని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు మాజీ క్రికెటర్, తెలుగు తేజం అంబటి రాయుడు సూచించాడు. అతన్ని వరుసగా బెంచ్‌కే పరిమితం చేయడం భారత జట్టుకు అంత మంచిది కాదని హెచ్చరించాడు. న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో కూడా కుల్దీప్ యాదవ్‌కు ఒక్క మ్యాచ్ కూడా ఆడే అవకాశం రాలేదన్న రాయుడు.. ఇలానే పక్కనపెడితే అతను రిథమ్‌తో పాటు ఆత్మవిశ్వాసం కోల్పోతాడని అభిప్రాయపడ్డాడు.ఐదు టీ20ల సిరీస్‌తో పాటు న్యూజిలాండ్‌తో తొలి వన్డేలోనూ టీమిండియా స్పిన్ ఆల్‌రౌండర్లు నమన్ ధీర్, అక్షర్ పటేల్‌తో బరిలోకి దిగింది. బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ డక్‌వర్త్ లూయిస్ ప్రకారం 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 40.2 ఓవర్లలో 185 పరుగులకు ఆలౌట్ కాగా.. వర్షంతో రివైజ్ చేసిన 143 పరుగుల లక్ష్యాన్ని భారత్ 22.4 ఓవర్లలోనే ఛేదించింది. పేసర్లు అర్ష్‌దీప్ సింగ్(4/70), అన్షూల్ కాంబోజ్(2/22), గుర్నూర్ బ్రార్(3/44) అద్వితీయమైన ప్రదర్శనతో భారత విజయంలో కీలక పాత్ర పోషించారు.ఈ మ్యాచ్ అనంతరం క్రిక్‌బజ్ షోలో మాట్లాడిన అంబటి రాయుడు.. కుల్దీప్ యాదవ్ అవసరాన్ని గుర్తు చేశాడు. 'పిచ్ కండిషన్స్ పేసర్లకు అనుకూలంగా ఉన్నప్పుడు స్పెషలిస్ట్ స్పిన్నర్లను ఆడించకపోయినా ఎలాంటి సమస్య లేదు. కానీ టీమిండియా మేనేజ్‌మెంట్ ఎలాగైనా కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులో ఆడించే ప్రయత్నం చేయాలి. ఎందుకంటే అతన్ని ఇలాగే బెంచ్‌కే పరిమితం చేస్తే.. అతను రిథమ్ కోల్పోవడంతో పాటు ఆత్మవిశ్వాసం సన్నగిల్లుతోంది.పిచ్ ఈ రోజు మ్యాచ్‌లాగా ఉంటే ఎవరూ ఏమీ అనరు. కానీ ఏ మ్యాచ్‌లోనైనా స్పిన్నర్ల అవసరం ఏర్పడినప్పుడు కుల్దీప్ యాదవ్ లేకపోతే విమర్శలు వస్తాయి. ఫాస్ట్ బౌలర్లకు విశ్రాంతి అవసరమైతే మహమ్మద్ సిరాజ్ తుది జట్టులోకి రావచ్చు. తొలి మ్యాచ్ విజయం నేపథ్యంలో తుది జట్టులో పెద్దగా మార్పులు ఉండకపోవచ్చు. కానీ కుల్దీప్ యాదవ్‌ను నిరంతరం బెంచ్‌కే పరిమితం చేయడం మాత్రం భారత జట్టుకు మంచిది కాదు.

వారెవా ఏమి పేసు.. అదరగొట్టారు బాసు!

న్యూజిలాండ్ గడ్డపై ఇప్పటికే టీ20 సిరీస్ గెలిచిన భారత్.. ఐదు వన్డేల సిరీస్‌లోనూ శుభారంభం చేసింది. ఆక్లాండ్ వేదికగా బుధవారం జరిగిన తొలి మ్యాచ్‌లో పేసర్ల అద్వితీయమైన ప్రదర్శనతో డీఎల్ఎస్ పద్ధతిన 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. అయితే ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన శుభ్‌మన్ గిల్.. అర్ష్‌దీప్ సింగ్, అన్షూల్ కాంబోజ్, గుర్నూర్ బ్రార్, ఆకీబ్ నబీలతో బరిలోకి దిగుతున్నామని చెప్పగానే.. అనుభవం లేమి పేసర్ల అనే విమర్శలు వినిపించాయి.కామెంటేటర్లతో పాటు పలువురు నెటిజన్లు కూడా ఈ నలుగురిని ఆడించడం తప్పుబట్టారు. సిరాజ్‌ను తీసుకోవాల్సిందని కొందరంటే.. కుల్దీప్ యాదవ్‌కు అవకాశం ఇవ్వాల్సిందని మరికొందరు అభిప్రాయపడ్డారు. కానీ మ్యాచ్ ప్రారంభమైన తర్వాత భారత పేసర్లు కనబర్చిన ప్రదర్శనను చూసి ఆశ్చర్యపోయారు.ముఖ్యంగా యువ పేసర్ అన్షూల్ కాంబోజ్ తన బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. వాబుల్ సీమ్ డెలివరీలతో న్యూజిలాండ్ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. మరోవైపు అర్ష్‌దీప్ సింగ్ వికెట్ల వేటను ప్రారంభించాడు. గుర్నూర్ బ్రార్ తనకే సాధ్యమైన బౌన్స్‌తో బెంబేలెత్తించాడు. వికెట్లు తీయకపోయినా ఆకిబ్ నబీ కూడా పర్వాలేదనిపించాడు. ఈ నలుగురు యువ పేసర్లను ఎదుర్కొనేందుకు న్యూజిలాండ్ బ్యాటర్లు తీవ్రంగా తడబడ్డారు.అర్ష్‌దీప్ సింగ్ పవర్ ప్లేలోనే రెండు వికెట్లు తీయగా.. ఆ తర్వాత అన్షూల్ కాంబోజ్, గుర్నూర్ బ్రార్ వికెట్లు పడగొట్టారు. పరుగులివ్వకుండా న్యూజిలాండ్ బ్యాటర్లపై ఒత్తిడి తెచ్చారు. దాంతో చెత్త షాట్స్ ఆడి న్యూజిలాండ్ బ్యాటర్లు వెనుదిరిగారు. విధ్వంసకర బ్యాటర్లు కలిగిన న్యూజిలాండ్ 185 పరుగులకే ఆలౌటైందంటేనే భారత పేసర్ల బౌలింగ్ ప్రదర్శనను అర్థం చేసుకోవచ్చు.

చెన్నై జట్టులోకి ఎస్ఆర్‌హెచ్ బ్యాటర్.. ₹7 కోట్లు వదులుకున్న లివింగ్‌స్టోన్



ముంబై: ఐపీఎల్(ఎఖఒ)లో ప్లేయర్ రిటెన్షన్ తేదీ దగ్గరపడింది. ఈ నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నాయి. ఇరు జట్ల మధ్య నలుగురు ప్లేయర్లు మారనున్నారు. ఇంగ్లండ్ ఆల్ రౌండర్ లియాం లివింగ్‌స్టోన్, ఆస్ట్రేలియా బౌలర్ జాక్ ఎడ్వర్డ్స్ ఇక హైదరాబాదీ జట్టును వీడి చెన్నై జట్టుతో చేరనున్నారు. దీనికి బదులుగా చెన్నై జట్టులోని పేసర్ ఖలీల్ అహ్మద్, మరో బౌలర్ నాథన్ ఎల్లిస్ ఇక వచ్చే సీజన్ నుంచి హైదరాబాద్ జట్టులో కలవనున్నారు. నలుగురు ప్లేయర్ల ట్రేడ్ డీల్‌కు చెందిన ప్రకటనను ఐపీఎల్ రిలీజ్ చేసింది.అయితే ఆల్‌రౌండర్ లివింగ్‌స్టోన్ సుమారు 7 కోట్లు తక్కువకే చెన్నై జట్టుతో కలిసినట్లు తెలుస్తోంది. సన్‌రైజర్స్ జట్టు 13 కోట్లు పెట్టి లివింగ్‌స్టోన్‌ను ఖరీదు చేసిన విషయం తెలిసిందే. ఎడ్వర్డ్స్ మూడు కోట్లకు చెన్నైతో చేరాడు. ఖలీల్‌ను 4.8 కోట్లకే సన్‌రైజర్స్ సొంతం చేసుకున్నది. వాస్తవానికి 2018 నుంచి 2021 వరకు ఖలీల్ హైదరాబాద్‌కు ఆడాడు. కానీ 2025 సీజన్‌లో చెన్నై తరపున ఆడిన అతను 14 వికెట్లు తీసుకున్నాడు. ఫాస్ట్ బౌలర్ ఎల్లిస్ 2 కోట్లకే సన్‌రైజర్స్‌తో చేరాడు.ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాను కొనుగోలు చేసుకునేందుకు అనేక ఫ్రాంచైజీలు పోటీపడుతున్నాయి. చెన్నై సూపర్ కింగ్స్ కూడా పాండ్యాపై దృష్టి పెట్టినట్లు తెలిసింది. కోల్‌కతా, రాజస్థాన్ జట్లు కూడా హార్దిక్ పాండ్యా కోసం ప్రయత్నాలు సాగిస్తున్న విషయం తెలిసిందే.

విరాట్ కోహ్లీ 38వ బర్త్‌డే.. విషెస్ చెప్పిన బీసీసీఐ



ముంబై: టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ(ఇవాళ 38వ బర్త్‌డే జరుపుకుంటున్నారు. జీనియస్ క్రికెట్‌ప్లేయర్‌గా గుర్తింపు పొందిన కోహ్లీ.. ప్రస్తుతం తన ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. ఐకాన్ బ్యాటర్‌గా ఖ్యాతి గాంచిన అతను.. దాదాపు రెండు దశాబ్దాల నుంచి భారత క్రికెట్‌కు సేవలు అందిస్తున్నాడు. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ బాటలో వయనిస్తూ అతని రికార్డులను కోహ్లీ తిరగరాస్తున్న విషయం తెలిసిందే. కీలకమైన దశల్లో పరుగులు సాధిస్తూ జట్టును విజయపథంలో నడిపిస్తున్న కోహ్లీ బర్త్‌డే సందర్భంగా బీసీసీఐ ఓ ట్వీట్ చేసింది. తన ఎక్స్ అకౌంట్‌లో విషెస్‌ను పోస్టు చేసింది.కోహ్లీ 566 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడని, ఇంకా అతను ఆడుతూనే ఉన్నాడని ఆ ట్వీట్‌లో చెప్పింది. అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌ల్లో అతను మొత్తం 28601 రన్స్ చేశాడని, ఇంకా అతని పరుగుల దాహం తీరలేదని బీసీసీఐ పేర్కొన్నది. కోహ్లీ ఖాతాలో మొత్తం 86 అంతర్జాతీయ సెంచరీలు ఉన్నాయని కూడా బీసీసీఐ తన ఎక్స్‌లో తెలిపింది. ఐసీసీ మెన్స్ వన్డే వరల్డ్‌కప్ 2011, ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ 2013, 2025, ఐసీసీ మెన్స్ టీ20 వరల్డ్‌కప్ 2024 జట్టులో కోహ్లీ సభ్యుడిగా ఉన్నట్లు బీసీసీఐ చెప్పింది. క్రికెట్ ఆటలో అత్యుత్తమ ప్లేయర్‌గా కొనసాగుతున్న కోహ్లీకి బర్త్‌డే విషెస్ చెబుతున్నట్లు బీసీసీఐ తన ఎక్స్‌లో పేర్కొన్నది.


రంజీ ట్రోఫీలో త్రిపుర అదుర్స్.. సౌరాష్ట్రను చిత్తుగా ఓడించింది..



రంజీ ట్రోఫీలో త్రిపుర జట్టు మాజీ ఛాంపియన్ సౌరాష్ట్రను 133 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించింది. ఎలైట్ గ్రూప్-బిలో జరిగి మ్యాచ్‌లో 342 పరుగుల టార్గెట్‌తో బ్యాటింగ్‌కి దిగిన సౌరాష్ట్ర 208 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో త్రిపుర ఈ మ్యాచ్‌లో ఘన విజయం సాధించింది. ఈ భారీ లక్ష్య ఛేధనలో సౌరాష్ట్రను సందీప్ సర్కార్ దెబ్బతీశాడు. తొలి ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లు, రెండో ఇణన్నింగ్స్‌లోన నాలుగు వికెట్లు తీశాడు. మొత్తంగా 8 వికెట్లతో త్రిపురకు చారిత్రాత్మక విజయాన్ని అందించాడు. సౌరాష్ట్ర బ్యాటర్లలో అర్పితా వాసవడ (189 బంతుల్లో 89 పరుగులు) ఒక్కడే అర్ధ సెంచరీతో పోరాడాడు చివరి వికెట్‌గా అతడిని మణిశంకర్ మురాసింగ్ రనౌట్ చేయడంతో త్రిపుర విజయం లాంఛనమైంది.

రెండో వన్డే కోసం టీం ఇండియా వ్యూహాలు.. నితీశ్‌కి జట్టులో చోటు దక్కుతుందా..?

న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు వన్డేల సిరీస్‌ని టీం ఇండియా విజయంతో ఆరంభించింది. ఆక్లాండ్ వేదికగా జరిగిన తొలి వన్డేలో సమిష్టిగా రాణించి గెలుపు సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత ప్రత్యర్థిని 185 పరుగులకే ఆలౌట్ చేసిన భారత్.. ఆ తర్వాత వర్షం కారణంగా కుదించిన 143 పరుగుల లక్ష్యాన్ని 22.4 ఓవర్లలో ఛేదించి ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ క్రమంలో రెండో వన్డేపై గిల్ సేన కన్నేసింది. వెల్లింగ్‌టన్ వేదికగా జరిగే ఈ మ్యాచ్ కోసం టీం ఇండియా ఇప్పటి నుంచే వ్యూహాలు రచిస్తోంది. ఈ మ్యాచ్‌లోనూ గెలిచి.. సిరీస్‌లో 2-0 ఆధిక్యం సాధించాలని భావిస్తోంది. అయితే తొలి వన్డేలో తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి బెంచ్‌కే పరిమితమయ్యాడు. మరి రెండో వన్డేలో అయినా అతడికి తుది జట్టులో చోటు దక్కుతుందా.? లేదా.? అని చర్చ మొదలైంది. తెలంగాణ వార్తలు తాజా వార్తలు ఈ క్రమంలో భారత జట్టు మేనేజ్‌మెంట్‌కి మాజీ క్రికెటర్ అజింక్యా రహానే పలు సూచనలు చేశాడు.



అజిత్‌తో జతకట్టనున్న శ్రీలీల..

టాలీవుడ్ అందాల తార శ్రీలీల విజయాలు, తో సంబంధం లేకుండా వరుస అవకాశాలతో దక్షిణాది సినీ పరిశ్రమలో సంచలనం సృష్టిస్తోంది. తాజాగా ఈ భామ ఖాతాలో మరో ప్రతిష్టాత్మక పాన్-ఇండియా ప్రాజెక్ట్ చేరింది. కోలీవుడ్ మాస్ సూపర్‌స్టార్ అజిత్ కుమార్ హీరోగా, అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ చిత్రం 'డేర్‌డెవిల్' ఈ సినిమా ప్రారంభోత్సవ పూజా కార్యక్రమంలో శ్రీలీల పాల్గొనడంతో చీరలో ఆమె ఎంతో హుందాగా కనిపించారు. ఇక మ్యాచింగ్ స్లీవ్‌లెస్ బ్లౌజ్, డార్క్ స్టోన్ చోకర్, వేలాడే జుంకాలు, గోల్డ్ బ్యాంగిల్స్‌తో ఆమె లుక్ మైమరిపించింది. ఇకతన కురులతో క్లాసిక్ శైలిలో కనిపించిన ఆమె ఫోటోలు ప్రస్తుతం నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.



పాటు ఆమె రాయల్ లుక్ పిక్స్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.. 'డేర్‌డెవిల్' పూజా వేడుకతో రూమర్స్‌కు చెక్: 'డేర్‌డెవిల్' చిత్రంలో అజిత్ సరసన శ్రీలీల కథానాయికగా నటించబోతోందని అప్పట్లో వార్తలు వచ్చినా, మధ్యలో క్రియేటివ్ డిఫరెన్సెస్ వల్ల ఆమె తప్పుకుందనే ప్రచారం జరిగింది. అయితే, తాజాగా చెన్నైలో నిర్వహించిన గ్రాండ్ పూజా కార్యక్రమంలో శ్రీలీల ప్రత్యక్షమై ఆ రూమర్లన్నింటికీ చెక్ పెట్టారు. ఈ చిత్రంతో అజిత్ భార్య, మాజీ నటి షాలిని 'బ్రేవ్ హార్ట్ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై నిర్మాతగా కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నారు. ఒటలవతీబితిఐవఎవనిబి బ్రెడిషనల్ అండ్ క్లాసిక్ లుక్‌లో మెరిసిన శ్రీలీల: ఈ పూజా కార్యక్రమంలో శ్రీలీల ధరించిన ట్రెడిషనల్ ఔట్‌ఫిట్ అందరి దృష్టిని ఆకర్షించింది. చిన్న చిన్న గోల్డెన్ మోటిఫ్స్, నైస్ బోర్డర్‌తో కూడిన షీర్ డీప్ మెరూన్ చీరలో మెరిసి శ్రీలీల వార్తల్లో నిలిచారు. ఇక అగ్ర కథానాయకుల సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ 'డేర్‌డెవిల్' మూవీతో బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో వేచి చూడాలి.



హీరోయిన్ల విషయంలో అదే వివక్ష..
కోట్లు కుమ్మరించే ధైర్యం చేయండి!



చలన చిత్ర పరిశ్రమలో దశాబ్దాలుగా వేళ్లూనుకుపోయిన లింగ వివక్ష..బడ్జెట్ కేటాయింపుల్లో వ్యత్యాసాలపై బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కృతి సనన్ మరోసారి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. కథానాయకుల సినిమాలకు వందల కోట్లు గుమ్మరించే నిర్మాతలు.. హీరోయిన్ కేంద్రంగా సాగే సినిమాలకు మాత్రం ఎందుకంత వెనుకంజ వేస్తున్నారంటూ ప్రశ్నించారు. ఇటీవల జరిగిన ఓ మీడియా ఈవెంట్‌లో మాట్లాడిన కృతి ఇండస్ట్రీలో మహిళా నటుల పట్ల చూపిస్తున్న వివక్షపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. హీరోయిన్ల నటన, స్టాండర్డ్స్ పరంగా ఇండస్ట్రీలో ఎంతో మార్పు వచ్చినా? బిగ్ బడ్జెట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ల విషయంలో మాత్రం ఇంకా పాతకాలపు ఆలోచనా విధానమే కొనసాగుతోందని కృతి సనన్ ఆవేదన వ్యక్తం చేశారు. 'పఠాన్', 'ధురంధర్' లాంటి భారీ విజువల్స్, యాక్షన్ అంశాలతో కూడిన సినిమాలను పురుష నటులతోనే కాకుండా మహిళా ప్రధాన పాత్రలతో కూడా నిర్మించవచ్చని ధీమా వ్యక్తం చేశారు. కథలో సత్తా ఉంటే ప్రేక్షకులు మహిళా యాక్షన్ సినిమాలను కూడా భారీ ఎత్తున ఆదరిస్తారని స్పష్టం చేశారు. పాన్-ఇండియా రేంజ్‌లో తెరకెక్కే యాక్షన్ డ్రామాల్లో నటించేందుకు తాము ఎంతో సిద్ధంగా ఉన్నామని అయితే నిర్మాతలు ఆ స్థాయి రిస్క్ చేయడానికి ముందుకు రావాలని కృతి విజ్ఞప్తి చేశారు. 'నటీనటుల లింగంతో సంబంధం లేకుండా మీరు నమ్మిన మంచి కథకు అంతే స్థాయిలో భారీ బడ్జెట్ కేటాయించే ధైర్యం ప్రొడ్యూసర్లకు ఉండాలి. హీరోయిన్ లీడ్ రోల్ అనగానే బడ్జెట్ కోతలు విధించే సంస్కృతి మారాలి' అని వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకు వచ్చిన లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చాలా వరకు పరిమిత బడ్జెట్‌లోనే తెరకెక్కిన విషయాన్ని కృతి గుర్తు చేశారు. ఒక భారీ యాక్షన్ సీక్వెన్స్ .. గ్రాండ్ విజువల్ ఎఫెక్ట్స్‌తో కూడిన కథను హీరోయిన్ భుజాలపై పెట్టి తీస్తే బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను నమోదు చేస్తుందని కృతి అభిప్రాయపడ్డారు. అలాంటి భారీ వసూళ్లను సాధించగల సత్తా.. స్టార్ డమ్ .. మార్కెట్ కెపాసిటీ ప్రస్తుత నటీమణులకు ఉందని హామీ ఇచ్చారు. బాక్సాఫీస్ వద్ద లింగ సమానత్వం రావాలంటే నిర్మాతలు మాత్రమే కాదు. ప్రేక్షకుల ఆలోచనా విధానంలోనూ మార్పు రావాలని కృతి పిలుపునిచ్చారు. థియేటర్లలో సినిమాను నటీనటుల లింగాన్ని బట్టి కాకుండా కంటెంట్ బట్టి చూడాలని కోరారు. ఒక మహిళా ప్రధాన చిత్రం భారీ ఓపెనింగ్స్ సాధించి బ్లాక్‌బస్టర్‌గా నిలిస్తే ఇండస్ట్రీ మొత్తం ఆటోమేటిక్‌గా వైఖరిని మార్చుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కృతి సనన్ చేసిన వ్యాఖ్యలు సినీ వర్గాల్లో చర్చకు దారితీస్తున్నాయి. మాటలకే పరిమితం కాకుండా స్వయంగా ప్రొడక్షన్ హౌస్ ప్రారంభించి వైవిధ్యమైన సినిమాలు తీస్తున్న కృతి రాబోయే రోజుల్లో అయినా ఇండస్ట్రీలో మహిళా ప్రాధాన్యత కలిగిన భారీ బడ్జెట్ యాక్షన్ చిత్రాలకు బాటలు వేస్తుందేమో చూడాలి.


స్టార్ హీరోలకు ఫస్ట్ డే మేజిక్.. హీరోయిన్ సినిమాలకు ఆ క్రేజ్ రావాలంటే?

సినిమా ఇండస్ట్రీలో స్టార్ హీరోల సినిమాలకు ఉండే క్రేజే వేరు. టీజర్ రాగానే థియేటర్ల దగ్గర పండుగ వాతావరణం కనిపిస్తుంది. కానీ, కేవలం హీరోయిన్లను మాత్రమే నమ్ముకుని తీసే మహిళా ప్రధాన చిత్రాల పరిస్థితి మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంటుంది. ఈ నవంబర్‌లో నయనతార 'మహాశక్తి', రష్మిక మందన్న 'మైసా' చిత్రాలతో సోలోగా బాక్సాఫీస్ బరిలోకి దిగుతున్న తరుణంలో.. హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమాలకు ఫస్ట్ డే కలెక్షన్ల మేజిక్ ఎందుకు సాధ్యం కాదు? అసలు ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పించడంలో ఉన్న కమర్షియల్ సవాళ్లు ఏంటో ఇప్పుడు ట్రేడ్ విశ్లేషణలో చూద్దాం. స్టార్ హీరోల సినిమాల ఫస్ట్ డే హడావుడి: మన దేశంలో ముఖ్యంగా సౌత్ ఇండియాలో స్టార్ హీరోల క్రెడిబిలిటీ వేరే లెవెల్‌లో ఉంటుంది. హీరో సినిమా వస్తోందంటే చాలు, ఎలాంటి కంటెంట్ ఉన్నా సరే తొలి రోజు ఓపెనింగ్స్ కోట్లలో కురుస్తుంటాయి. ఇక ఫ్యాన్స్ చేసే హంగామా, అడ్వాన్స్ బుకింగ్స్ రికార్డులు సినిమాకు మొదటి రోజే సగం లాభాలను తెచ్చిపెడతాయి. హీరోల ఇమేజ్, మాస్ అప్పీల్ బాక్సాఫీస్ వద్ద ఈ మ్యాజిక్‌ను చాలా సులభంగా సృష్టిస్తాయి. హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమాల కమర్షియల్ లిమిటేషన్స్: కానీ, నటీమణులు లీడ్ రోల్స్ చేసే సినిమాల విషయంలో ఈ సమీకరణాలు పూర్తిగా మారిపోతాయి. కేవలం హీరోయిన్ పేరును నమ్ముకుని పెద్ద ఎత్తున ఓపెనింగ్స్ రావడం అనేది ఇప్పటికీ మన దగ్గర ఒక పెద్ద సవాలే. ఇక నయనతార లాంటి సీనియర్ స్టార్ లేదా పాన్-ఇండియా క్రేజ్ ఉన్న రష్మిక అయినప్పటికీ, సోలోగా మార్కెట్‌ను రన్ చేయడం అంత ఆశామాషీ కాదు. మార్నింగ్ షోల నుంచి పాజిటివ్ టాక్ వస్తే తప్ప, ప్రేక్షకులు థియేటర్ల వైపు అడుగులు వేయడం లేదు. కంటెంట్ ఉంటేనే కదులుతున్న బాక్సాఫీస్: హీరోయిన్ ప్రధాన పాత్రలతో వస్తున్న చిత్రాలకు ఫస్ట్ డే మేజిక్ జరగాలంటే కేవలం స్టార్ ఇమేజ్ సరిపోదు. కథలో దమ్ముండాలి, ప్రేక్షకులను కుర్చీల నుంచి కదలకుండా చేసే బలమైన ఎమోషన్స్ ఉండాలి. కేవలం ప్రమోషన్స్ లేదా గ్లామర్ చూసి జనం రారు. ఇక సినిమాకి వచ్చే మౌత్ టాక్ పైనే ఆ చిత్రాల కలెక్షన్లు పూర్తిగా ఆధారపడి ఉంటాయి. కంటెంట్ బాగుంటేనే వీటికి లాంగ్ రన్ దక్కుతుంది. పోటీని తట్టుకుని నిలబడే సవాళ్లు: ఈ నవంబర్‌లో రాబోతున్న 'మహాశక్తి', 'మైసా' చిత్రాలకు పెద్ద సినిమాల నుంచి గట్టి పోటీ ఎదురుకానుంది. రష్మిక 'మైసా' అదే తేదీకి వస్తున్న 'హైందవ' వంటి చిత్రాలతో పోటీ పడాల్సి వస్తోంది. ఇక ఇలాంటి క్లాష్ సమయాల్లో సింగిల్ స్క్రీన్ థియేటర్ల కేటాయింపు, ప్రమోషన్ల హోరులో నెగ్గుకు రావడం మహిళా ప్రధాన చిత్రాలకు నిజంగా కత్తిమీద సామే. ఆలోచనల్లో రావాల్సిన మార్పు: ఇక మొత్తానికి చూస్తే, హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమాల బాక్సాఫీస్ ప్రయాణం ఎప్పుడూ ఒడుదొడుకులతోనే సాగుతుంది. కేవలం స్టార్ డమ్ కాకుండా, వైవిధ్యమైన కథలతో వస్తున్న నయనతార, రష్మికల ప్రయత్నాలు సక్సెస్ కావాలంటే ప్రేక్షకుల ఆదరణ చాలా ముఖ్యం. ఇక నటీమణుల చిత్రాలను కూడా ఆదరించేలా ఆడియన్స్ మైండ్‌సెట్ మారితేనే, ఇలాంటి ప్రయోగాత్మక చిత్రాలు మరిన్ని వచ్చే అవకాశం ఉంది.

ధర్మన్ శ్రీలీల.. ఈ కాంబినేషన్ వెనుక ప్లాన్ ఏంటి!

రజినీకాంత్ 'ధర్మన్' సినిమాలో శ్రీలీల కూడా నటిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే నయనతార లాంటి స్టార్ హీరోయిన్ ఉండగా, ఇప్పుడు శ్రీలీలను కూడా తీసుకున్నారు. అయితే ఇద్దరి పాత్రలు ఒకే తరహాలో ఉంటాయా, కథలో వేర్వేరు ప్రాధాన్యం ఉంటుందా అనేది ఇంకా రివిల్ చేయలేదు. శ్రీలీలను పరిచయం చేసిన గ్లింప్స్ చూస్తుంటే మాత్రం ఆమె కోసం స్పెషల్ క్యారెక్టర్‌ను సిద్ధం చేసినట్లు కనిపిస్తోంది. శ్రీలీల అనగానే ఎక్కువగా డ్యాన్స్, ఎనర్జిటిక్ పాత్రలు గుర్తుకొస్తాయి. కానీ 'ధర్మన్' గ్లింప్స్‌లో ఆమెను కాస్త భిన్నంగా చూపించారు. అందమైన లుక్‌తో పాటు క్లాసికల్ మ్యూజిక్‌ను ఉపయోగించారు. అనిరుధ్ అందించిన సంగీతం కూడా రెగ్యులర్ మాస్ ఇంట్రడక్షన్‌కు దూరంగా ఉంది. అయితే ఆమె పాత్రలో చలాకీతనం కూడా ఉంటుందని 'స్పార్క్', 'పటాకా' అంటూ మేకర్స్ ఇచ్చిన హింట్ తో.అర్థమవుతుంది. ఇక రజినీకాంత్ పాత్రను ఇప్పటికే పూర్తిగా వేరే విధంగా పరిచయం చేశారు. రక్తంతో తడిసిన స్కాల్పెల్ పట్టుకున్న డాక్టర్‌గా ఆయన ఫస్ట్ లుక్ వచ్చింది. 'ది డెడ్లీ డాక్టర్' అనే పేరు కూడా ఇచ్చారు. అలాంటి పాత్ర చుట్టూ నడిచే కథలో శ్రీలీల క్యారెక్టర్ ఎలా కనెక్ట్ అవుతుందనేది ఆసక్తికరం. రెండు పాత్రల మధ్య కనెక్షన్ గురించి ఇప్పటివరకు ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. ఒకవైపు రజినీకాంత్‌ను మిస్టీరియస్ డాక్టర్‌గా చూపిస్తూ, మరోవైపు శ్రీలీలను చలాకీ పాత్రలో పరిచయం చేస్తున్నారు. ఈ రెండు పాత్రల పరిచయాల్లో ఉన్న తేడా చూస్తే సినిమాలో ఒకే రకమైన టోన్ కాకుండా వేర్వేరు ఎమోషన్స్‌కు చోటు ఉండే అవకాశం కనిపిస్తోంది. నయనతార పాత్రను కూడా కలిపితే ప్రధాన నటీనటుల మధ్య కథ ఎలా నడుస్తుందనేది మరింత ఇంట్రెస్టింగ్ గా మారవచ్చు. అలాగే రజినీకాంత్ లాంటి సూపర్ స్టార్‌తో మొదటిసారి నటిస్తున్న శ్రీలలకు ఈ ప్రాజెక్ట్ మరింత స్పెషల్. ఇక కమల్ హాసన్ నిర్మాణ సంస్థలో కూడా భాగమవ్వడం మరో బిగ్ అడ్వాంటేజ్. భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ కావడంతో ఆమె పాత్రకు తమిళంతో పాటు ఇతర భాషల్లోనూ గుర్తింపు వచ్చే అవకాశం ఉంది. అయితే ఈ సినిమాలో ఆమెకు ఎంత స్క్రీన్ టైమ్ ఉంటుందనేది చూడాలి. ఈమధ్య కాలంలో అమ్మడికి ఇలాంటి పెద్ద అవకాశాలు రాలేదు.





Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**